REGD. NO. A. 40 ఏడి ప్రతి 0-3-0 శుక్రవారం 6-2-59

యువభారతి

సంపుటి 31 ‡ మేనేజింగు ఎడిటరు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ‡ సంచిక 6

కాంగ్రెస్‌ను వీడుటకు రంగాగారి విముఖత?

చెన్నారెడ్డివర్గానికి వాయకుండ్లిగూడా శోధించుకోవలసిన స్థితి

విజయవాడ సమావేశం వారిని చీల్చి దీయుటకు అధికారవర్గాలప్రయత్నం

వారాంతానికిగాని వీరి భవిష్యత్కార్యవిధానం, సోషలిస్టు రాజుపార్టీ భవిష్యత్తు తేలకపోవచ్చు

కాంగ్రెసునుంచి బైటికివెళ్లిన డాక్టర్ చెన్నారెడ్డి ప్రభృతులకు ఆచార్యరంగా నాయకత్వం సహజంగా లభిస్తుందని భావిస్తున్నవారు నిరాశజెందక తప్పదు. పంజాబు కర్షక సమాజ సమావేశంలో ఆయన ఇటీవల చేసిన ప్రసంగం, అంతకు పూర్వం, ఢిల్లీలో భారతకిసాన్ సమ్మేళనం మహాసభలో ఆయన అధ్యక్షోపన్యాసం ధోరణి, కాంగ్రెసు విధానానికి, ముఖ్యంగా నాగపూరు మహాసభ తీర్మానాలకు, పూర్తిగా విరుద్ధంగా ఉన్నప్పటికీ, ఆయన ఇప్పట్లో కాంగ్రెసునుంచి వేరుపడ్డారని అశించడానికి వీలులేదు.

నాగపూరు మహాసభలో, వ్యవసాయ సంస్కరణలగురించి కాంగ్రెసుచేసిన నిర్ణయం గురించి, కాంగ్రెసు సోషలిస్టు ఆశయం గురించి, ప్రధానమంత్రి నెహ్రూ ఇటీవల చేస్తున్న ప్రసంగాలగూర్చి, ఆచార్యరంగా ప్రధానమంత్రితో ఉత్తరప్రత్యుత్తరాలుచేస్తూ ఉండవచ్చును. కాని అంతమాత్రంతో ఆయన కాంగ్రెసుతో తెగతెంపులు చేసుకుంటారని భావించడానికి వీలులేదు. నిజానికి ఆచార్యరంగా ఢిల్లీనుంచి నిడుంబోలు వెళ్తూ ఇచటికివచ్చిన సందర్భంలో, ఆయన్ను కలుసుకొనగా, తమ భవిష్యత్తు గురించి శ్రీ లచ్చన్నగారు ఇటీవల గుంటూరు "ఆంధ్రపత్రిక" విలేఖరితో చెప్పిన మాటలకు ఆధారంకాని, తన సమ్మతికాని లేదని వారో చెప్పారు. పైగా పత్రికవారు తమకు సంబంధించిన ఇంతటి ముఖ్యమైన విషయంగూర్చి తమతో సంప్రదించకుండానే ఎవరో ఏదో చెబితే ప్రచురించివేయడం తన విచారాన్ని కూడా రంగాగారు ప్రకటించారు.

రంగాగారు, భూసంస్కరణలగూర్చిన కాంగ్రెసు విధానాలమీద్ర వ్రంగా విమర్శిస్తున్నమాట నిజం. గతరెండేళ్ళలో ఆంధ్రలోని పెక్కు పథల్లో కిసాన్ సమ్మేళనం జరిగివుంది. ఈ విషయమై ఘాటైన పరిసంగాలను ఆయన చేశారుకూడా. అయినా ఈ పథల్లో ఆయన సమక్షంలోనే సంజీవరెడ్డి ప్రభృతులనగూర్చి చెన్నారెడ్డి, ఎత్తిపొడుపు, అచ్చన్నవగైరాలు చేసిన విమర్శలతో ఆయన ఎలాంటి సంబంధాన్ని పెట్టుకొనలేదు. కిసాన్ సమ్మేళనం వేదికలను ఆంధ్ర కాంగ్రెసు నాయకులలో కొందరు తమ రాజకీయ ప్రయోజనాలకోసం వినియోగించుకొనడం ఆయనకేమాత్రం ఇష్టంలేదని కూడా తెలుస్తోంది.

దేశంలో వివిధ భాగాల్లో కిసాన్ సమ్మేళనములు చేయించి, రైతుల స్వాన్యం పరిరక్షింపబడేందుకై, సాధ్యమైనంతశీఘ్రం కాంగ్రెసులో వుండే ఆందోళన చేయాలని ప్రస్తుతం ఆయన అభిప్రాయంగా కనబడుతుంది. కాంగ్రెసుపార్టీ, నాగపూరు మహాసభలో చేసిన నిర్ణయాన్ననుసరించి, సహకార పుష్కిడి వ్యవసాయాన్ని ప్రవేశపెట్టే విధానాన్ని ఎన్నికల ప్రణాళికద్వారా ప్రజల ఆమోదం పొందేవరకు—అంటే కనీసం ఇంకా రెండు సంవత్సరాల వరకైనా— ఆచార్యరంగా కాంగ్రెసులో వుంటారని భావించవచ్చును.

డాక్టర్ చెన్నారెడ్డి, గౌతు లచ్చన్నగారలు ఆచార్యరంగాగారితో నిన్న కలిసి సమాలోచనలు చేసిన సందర్భంలో ఆయన కాంగ్రెసులోని వారికి విజ్ఞప్తిచేశారని తెలుస్తున్నది. వీరి వైఖరి తీవ్రంగా తేటతెల్లమైనందున, చెన్నారెడ్డి ప్రభృతులు ఇక ఒకపాటిపోరు,



సంకటస్థితిలో పడిన
ఆచార్య రంగా

కార్యక్రమమేకాక నాయకునికూడా శోధించు

పోవలసిన పరిస్థితి వీరుకుండదన్నమాట. ఈ వారాంతంనాటికి వీరి భవిష్యత్ కార్యవిధానం, కార్యక్రమంతోపాటు, పి.వి.జి. రాజుగారి బాధ్యత్వంక్రింద కల ఆంధ్రా పోషిస్టుల భవిష్యత్తుకూడా స్పష్టపడుతుంది. చెన్నారెడ్డి ప్రభృతులు కాంగ్రెసునుంచి నిష్క్రమించడంవల్ల సైదరాబాదుసోషలిస్టు నాయకుడు శ్రీ వి. యస్. మహాదేవసింగ్ తమ హర్షం వ్యక్తంచేస్తూ చేసిన ప్రకటన ఈ సందర్భంలో గమనించతగింది.

ప్రతిశ కాంగ్రెసు కార్యవర్గం గత శనివారం సమావేశంలో కూడా ఒక్క డాక్టరు చెన్నారెడ్డిగారినే సంస్థనుంచి బహిష్కరిస్తూ తీర్మానిస్తూ, విజయవాడ సమావేశంలో పాల్గొన్న మిగతావారి ప్రవర్తనపట్ల కేవలం అసమ్మతి తెలుపుతూ తీర్మానించడం వల్ల, విజయవాడ సమావేశంలో పాల్గొన్న కాసనసభ్యులలో కొందరైనా కాంగ్రెసుతో

—కొరవ 9-వ పేజీలో

హైదరాబాదు లేఖ

*** మా విలేకరి ***

నెల్లూరు శేషమహల్‌లో





(గత సంచిక తరువాయి)

సీత సాధ్వీ ప్రమాణం ప్రశంసింపగా శ్రీరాముడు మనోవ్యాకులత చెంది కన్నీరు గార్చుచు చింతాక్రాంతుడై యుండెను. అప్పుడు ఇంద్రుడు యముడు వరుణ కుబేర, పరమేశ్వర బ్రహ్మలు అంతఃపురమునకు దిగివచ్చిరి. వారినిగని శ్రీరాముడు చేతులుజోడించి నిలువబడగా బ్రహ్మదేవుడు తన దీర్ఘబాహువులు పైకెత్తి ఇట్లు పలికెను. "ఓ రామచంద్రా! నీవు సకలలోక సృష్టికర్తవు; పరాత్పరుడవైన శ్రీమన్నారాయణమూర్తివి. సకలదేవతా స్వరూపుడవు. అష్టవసువులలో మున్ను నీవు ఋతధాముడను ప్రజాపతివి. నీవు ముల్లోకములకు ఆదిమూర్తివి. రుద్రులలో ఎనిమిదవ మూర్తియైన మహాదేవుడవు. సాధ్యులలో ఐదవ సాధ్యుడవు. నారాయణా! అశ్వినీదేవతలు నీకు చెవులు, సూర్యచంద్రులు నీకు కన్నులు. ప్రళయకాల గోచరుడవు; సర్వజ్ఞుడవు; సర్వశక్తివంతుడవు. నీవు రావణ సంహారమునకై మానవజన్మ నవతరించినవాడవు. ఈ సీత నీ లక్ష్మీదేవి కాదా? ఏల ఆమె 'అగ్నిప్రవేశము చేయుచుండ నీవు మిన్నకుంటివి?" అని లోకపాలకు లడుగగా శ్రీరాముడు వారికి, "మహాత్ములారా! నేనెవ్వడను? నేను దశరథ పుత్రుడనగు రాముడనుగా నెరుంగుదును. నన్ను గురించి మీకు వివరముగా తెలియును. నేనెందులకు జన్మించితిని? త్రికాలజ్ఞుడగు బ్రహ్మదేవుడు నాకు సవిస్తరముగా సెలవీయ గోరెదను," అని అడిగెను.

అంత బ్రహ్మదేవుడు శ్రీరామునికిట్లు తెలియజేసెను. "ఓ రాఘవా! నీవు నారాయణుడవు, స్వయంప్రకాశమూర్తివి, లక్ష్మీసమేతుడవు, చక్రధారివి, విభుడవు, వరాహుడవు, నాశరహితుడవు, శాశ్వతుడవు, ఆదిమధ్యాంతుడవు, లోకధర్మరక్షకుడవు, సర్వలోకాధిపుడవు, చతుర్భుజములు కలవాడవు, శార్ఙ్గమను వింటిని ధరించినవాడవు, సకలజనేంద్రియములందుండువాడవు, పరాత్పరుడవు, పురుషోత్తముడవు, సర్వవ్యాపివి, వ్యక్తావ్యక్తి నాశములకు కారణభూతుడవు, నాజన్మ కాధారమైన కమలమును నాభియందు గల్గినవాడవు. శరణాగత రక్షకుడవు, వేదము నీవే. ముక్తులకు ముక్తినొసగువాడవు; సృష్టికి ఆదిమూర్తివి; ఓంకార స్వరూపుడవు; నీవే యజ్ఞము; భూమిని ధరించినవాడవు; ప్రళయకాలమున జలమధ్యమున శేషతల్పముపై శయనించువాడవు; నీకు బ్రహ్మదేవుడనైన నేను హృదయము; సరస్వతీదేవి నీకు నాలుక గాను, దేవతలు నీ రోమములు గాను సృజింపబడినారము. నీవు కన్నుమూయుట రాత్రి; తెరచుట పగలు. జగత్తంతయు నీ శరీరము. నీ స్థైర్యమే భూమి; నీ కోపమే అగ్ని; నీ ప్రసన్నతయే చంద్రుడు. బలి వధకై త్రివిక్రముడవైతివి; సృష్టిస్థితిలయ కారకుడవు; సీతయే లక్ష్మి, నీవే విష్ణువు.

రామా! నిన్ను గొల్చు భక్తులు ఇహపర లోకములలో సుఖముందురు. నీ స్తోత్రమును కీర్తించు మానవులకు పరాజయమెన్నటికి కలుగదు" అట్లు బ్రహ్మదేవుడు రాముని (ఇరువది శ్లోకములలో) సవిస్తరముగా స్తోత్రము చేసెను.

బ్రహ్మదేవుడు చెప్పినమాటలు విని అగ్నిదేవుడు సర్వాలంకార భూషితయైయున్న సీతను చేతులతో నెత్తికొని మండుచున్న చితినుండి వెలువడివచ్చి సీతను రామునికి ఒప్పగించి ఇట్లనియెను. "ఓ రామా! ఈ సీత నీది. పరమపవిత్రురాలు. మహాపతివ్రత. ఈమె నిర్దోషి. మనోవాక్కాయములచే ఈమె నిన్నే భర్తగా నారాధించినది. పరపురుషుని కన్నెత్తియైనను చూడనిది. ఈమె పాప మెరుగనిది. నిష్కల్మషయైన ఈ సీతను నేనొసగితిని స్వీకొనుము." అట్లు సెలవిచ్చిన అగ్నిహోత్రునకు శ్రీరాముడు, "పితి

అయోధ్యకు ప్రయాణం

హోత్రా! సీత మహాపతివ్రత, పుణ్యశీలయని నే నెరుంగుదును. కాని పరునియింట బహుకాలముండిన ఈ సీతను నేను శోధింపక చేపట్టితినేని లోకులు 'దశరథపుత్రుడు రాముడు కాముకుడు, ధర్మము తప్పినవాడు, నీచుడు' అని నన్ను నిందింతురు. కాన ప్రజల తృప్తికొరకు నేను సీత అగ్నిప్రవేశము చేయుచున్నను ఉపేక్ష చేసితిని. సీత పవిత్రత నాకు తెలియకపోలేదు. మండుచున్న అగ్నిజ్వాలను సమీపింపజాలనట్లు రావణుడు మహాపతివ్రత సీతను మనంబునైనను తలంపజాలడు. ఈ మైథిలి ముజ్జగముల మేల్బంతి," అనిపలికి అగ్నిహోత్రుడు సాక్ష్యముగా నొసగిన తన పత్నిని స్వీకొనుటకు సంతుష్టుడై శ్రీరాముడు సీతను చేరదీసికొనెను.

అనంతరము పరమేశ్వరుడు శ్రీరామునికి "రామా! రాక్షస సంహారము చేసి సకలజనులకు మేలు చేసితివి. ఇక నీవు అయోధ్యకేగి సీతమ్మను భరతుని, తల్లులను నూరడించి పట్టాభిషిక్తుడవై ఇక్ష్వాకువంశ కీర్తిని నిలబెట్టుము. ఇదిగో, నీతండ్రి దశరథుడు నిన్ను చూడ భూలోకమునకు వచ్చియున్నాడు. నమస్కరింపుము" అని చెప్పగా శ్రీరాముడు సౌమిత్రి సమేతుడై విమానమునందినుండి దిగి వచ్చిన తండ్రికి ప్రణమిల్లెను. దశరథుడు పుత్రులగాంచి పరమానందభరితుడై వారిని చేరదీసికొని తొడపై కూర్చుండబెట్టుకొని కౌగిలించుకొని, "నాయనా! రామా! నిన్ను విడిచి స్వర్గమున నున్నను నాకు సంతోషసౌఖ్యములు లేవు. నిన్నుగాంచిన తోడనే నాకు మహానందము కలుగుచున్నది. వేల్పులందరు రావణవధ నిమిత్తమై నీపట్టాభిషేకమును విఘ్నము గావించిరి. నీవు పదునాలుగేండ్లు వనవాసము గడపి నాప్రతిజ్ఞ నెరవేర్చి రావణ వధముచేసి ముల్లోకవాసులను సంతోషపెట్టితివి. ఇక దీర్ఘాయువు కలవాడవై రాజ్యమును బడసి తల్లులతో తమ్ములతో సుఖముండుము," అని రాముని దీవించి లక్ష్మణునిగని, "సౌమిత్రీ! అన్నకు పరిచర్య భక్తితో శుశ్రూషలు గావించిన నీవు నిష్కపటముగా ధన్యుడవు; పుణ్యమబ్బెను. నాశరహితము, సర్వవ్యాపకము, చిత్తశుద్ధి లేనివారికి తెలియ నలవికానిది, రహస్యమైనది, వేదప్రతిపాదితమైనది యగు పరబ్రహ్మమే ఈ రామరూపము. కాని ఈ సీతారాములకు భక్తితో సేవచేసి తరింపుము" అని నుడివి దశరథుడు దరినున్న సీతను గాంచి "బిడ్డా! లోకధర్మరక్షణకొరకు నిన్ను అగ్నిప్రవేశము చేయించిన నాపుత్రుని యెడ నాగ్రహింపక క్షమింపుము. రాముడు నీ పాతివ్రత్యమును వెల్లడించుటకే యట్లొనర్చెను. కోపించుట కాదు. రాముడు పరమదైవతమని నీకు చెప్పెదను," అని పలికి కోడలి నూరడించి ఆశీర్వదించి దశరథుడు ఇంద్రలోకమునకు మరలిపోయెను.

తదుపరి ఇంద్రుడు రాముని సమీపించి, "రామచంద్రా! రావణ వధముచే నీజన్మ సఫలమయ్యెను. నీ కొనర్చిన కార్యమునకు సంతసించితిమి. నీవు కోరుచున్న కోరిక తెలుపుము," అని అడుగగా శ్రీరాముడు దేవేంద్రునకు, "ఇంద్రా! నాకై పోట్లాడి నాకొరకై రణరంగమున మృతులైన ఈ వానరులను సజీవులను గావింపుము. ఈ వానరులు నివసించు ప్రదేశములు జలపూర్ణములై కందమూల ఫలాదులు సమృద్ధిగా లభ్యమగునట్లనుగ్రహింపుము," అని అడుగగా దేవేంద్రుడు యట్లే వరము నొసగగా మరణించిన వానరులు నిదురనుండి లేచినట్లు స్వస్థులై లేచిరి. అనంతరము దేవతలు రాముని వీడ్కొని తమ స్వస్థానములకు చేరిరి. శ్రీరామచంద్రుడు వానరసేనతోకూడ నారేయి సుఖముగా నిదురించెను.

మఱునాటి యుదయమున విభీషణుడు స్నాన పరికరములను, వస్త్రాభరణములను గొని వచ్చి శ్రీరాముని స్నానమొనరించి తన సత్కారములను గైకొనమని వేడుకొనెను. అప్పుడు శ్రీరాముడు విభీషణునకు, "రాక్షసాధిపా! నియమము తప్పనివాడు, ధర్మపరుడు నా తమ్ముడు భరతుడు నేను పదునాలుగేండ్లు నిండిన వెంటనే రాకపోయిన అగ్నిప్రవేశము చేయుదునని ప్రతిజ్ఞ చేసెను. అట్టి దీనుడైన భరతునిబాసి నేను మంగళ స్నానములు చేయుట నా అభిమతము కాదు. నేను వెంటనే ఈ మార్గమునబట్టి అయోధ్యకేగి నా తమ్ముని చూడవలయును. నీవు నాకు తోడునై రావణాల చెప్పుట నీ భక్తి, నీ చెలిమిచేతనే నన్ను సత్కరించితివి. అదియే నాకు మెండు. కార్యమైన పిమ్మట నిచ్చట నుండుట నాకు సమ్మతము కాదు. నా ప్రయాణమునకు సమ్మతింపుము," అని చెప్పగా విభీషణుడు రామునికి, "రామా! నిన్నొక్క దినములో అయోధ్యకు చేర్పగల పుష్పక విమానము సిద్ధముగా నున్నది." అని చెప్పి ఆ కామగమనమైన దివ్యపుష్పక విమానమును తెప్పించి శ్రీరాముని ముందుంచెను. తరువాత విభీషణుడు శ్రీరాముని అనుమతిగొని వానరులను వారి వారి యోగ్యతల ననుసరించి ధనకనకవస్త్రాభరణములు కానుకలుగా నొసగి మర్యాద చేసెను. అనంతరము శ్రీరాముడు సిగ్గుతో తలవంచుకొనియుండిన జానకినిగొని లక్ష్మణునితోడ పుష్పక విమానము నధిరోహించి సీతను తన తొడపై కూర్చుండబెట్టుకొని వానరోత్తములగని, "వానరులారా! చెలికాని కార్యమును సాధించిన మీరింక మీ తావులకు పొండి. సెలవిచ్చితిని. ఓ సుగ్రీవా! నీసేనతో కూడ కిష్కింధకు పొమ్ము," అని చెప్పి విభీషణునిగని, "రాక్షసేంద్రా! నేనొసగిన లంకారాజ్యము నేలుకొనుము. నేను అయోధ్యకు పోయెదను. నాకు సెలవిమ్ము." అని అడిగెను. అంత సుగ్రీవ విభీషణాదులు తాముకూడ అయోధ్యకు వచ్చి రామ పట్టాభిషేకమును చూడగోరుచున్నామని రాముని నర్థించిరి. శ్రీరాముడుకూడ వారి వాంఛితమునకు తాను సంతసించి సుగ్రీవాది వానరుల తోడను, విభీషణాది రాక్షసులతోడను పుష్పకవిమానమున నయోధ్యకు గగనమార్గమున బయలుదేరెను.

పుష్పక విమానము ఆకాశమార్గమున చనుచుండ శ్రీరాముడు సీతకు ముఖ్యస్థలముల చూపుచు, "ఓ సీతా! అదిగో, లంకాపురమును చూడుము. ఇదిగో, నీ ప్రాంతమునందే రాక్షస వానరులకు ఘోరయుద్ధము జరిగెను. ఇచ్చట నాచే రావణుడు, కుంభకర్ణుడు వధింపబడిరి. అచ్చోటనే లక్ష్మణుడింద్రజిత్తును వధియించెను. అదిగో,అటుచూడుము. నీ నిమిత్తమై నలుడను వానరునిచేత సేతువును కట్టించితిని. సముద్ర మధ్యమున మైనాక పర్వతమును గాంచితివా? ఇదియే సముద్రపు టుత్తరపుటొడ్డురేవు. ఇచ్చట నాకు మహేశ్వరుడు కార్యసిద్ధియగునట్లు వర ప్రసాదమిచ్చెను. ఇక్కడే విభీషణుడు శరణాగతుడై వచ్చెను. వైదేహీ! అల్లదిగో అదియే కిష్కింధాపురము. ఇది సుగ్రీవుని రాజ్యము. వాలిని నేనీ ప్రదేశమున సంహరించితిని," అని చెప్పి శ్రీరాముడు కిష్కింధయొద్ద విమానమును నిలిపి తార మొదలగు వానర స్త్రీలను కూడ విమానమున నెక్కించెను. విమానము మరల కిష్కింధనుండి బయలుదేరెను. శ్రీరాముడు మరల అంతా ప్రయాణ ఘట్టముల చూపుచు సీతతో, "శుభాంగీ! ఇదిగో, ఋష్యమూక పర్వతము. ఇచ్చటనే నేను సుగ్రీవునితో అగ్నిసాక్షిగా చెలిమి చేసికొంటిని. ఈ పంపాసరోవరము గట్టుననే నేను నీ వియోగమునకై కడుదీనముగా పలవించితిని. ఇచ్చటనే శబరిని గాంచితిని. ఇటు చూడుము ఇదియే జనస్థానము. నీ నిమిత్తమై రావణునకు జటాయువుకు యుద్ధము జరిగిన ప్రదేశము. ఇచ్చటనే నేను ఖరదూషణాదుల వధించితిని. ఇటు చూడుము, ఇదియే మనముండిన పర్ణశాల. ఈ ఆకుటింటియొద్దనే రావణుడు నిన్నెత్తుకొనిపోయెను. ఆ కనబడుచున్న వన్నియు మునిపల్లెలు. అటు చూడు అదియే చిత్రకూటము. ఇది భరద్వాజాశ్రమము. అల్లది గుహునిపురము. అదియే సరయూనది. ఆ కన్పట్టుచున్నదే మా తండ్రిగారి రాజధాని అయోధ్య."అని చెప్పగా వానరాదులు ఎగిరిఎగిరి అయోధ్యను గాంచి సంతసించిరి.

శ్రీరాముడు అయోధ్యను విడిచి పదునాలుగేండ్లు నిండిననాటి పంచమినాడు భరద్వాజాశ్రమము చేరి యా మునీంద్రునకు నమస్కరించి, "సాధుపుంగవా! పట్టణమున జనులు ఆరోగ్యముగా నున్నారా? దేశము సుభిక్షమై యున్నదా? భరతుడు శ్రద్ధగా రాజ్యపాలనము చేయుచున్నాడా? మా తల్లులు కుశలముగా నున్నారా? మీకేమైనా తెలియునా?", అని అడుగగా భరద్వాజమహాముని శ్రీరామునిగాంచి ఇట్లు

—తరువాయి 11.వ పేజీలో



21వ కాంగ్రెస్ మాస్కోనుండి ప్రపంచకమ్యూనిస్టుద్యమానికిపంపే సందేశ మేమిటిది? నాగరిక జీవనానికి కమ్యూనిజానికి ఎంత సావిహిత్యం? ఎంతటి దూరం? ఇదీ సవాల్!

క్రుశ్చేవ్‌రష్యా ఉద్భవించింది. లెనిన్ రష్యా—స్టాలిన్ రష్యా—క్రుశ్చేవ్‌రష్యా—ఇదీ వరస. లెనిన్‌రష్యా చాల ఉత్తమమైనదనీ, ఆ పంథాను స్టాలిన్ అనుసరించలేదనీ, తిరిగీ తామ దానిని పునరుద్ధరిస్తున్నామనీ క్రుశ్చేవ్ యుల వాదం. కమ్యూనిస్టులంటే అపలేగిట్టని పరిశీలకులు లెనిన్‌గొప్ప సృజనాత్మకశక్తిని ప్రదర్శించాడుగాని ఆయనసేర్పిన కొన్నిపాఠాలను మరింత పక్రింగాసేర్చి స్టాలిన్ హంతకుడైనాడనీ, హత్యను మినహాయించి మిగిలిన భాగాన్ని క్రుశ్చేవ్ అనుసరిస్తున్నాడనీ అంటారు.

లెనిన్ చేసిందీ, స్టాలిన్ చేసిందీ లోకమెరుగును. 1956లో 20వ రష్యాపార్టీ మహాసభలో స్టాలినీయాన్ని ఖండించి గద్దెనెక్కి, 1959లో 21 రష్యాపార్టీ మహాసభను రావించి, సంబరం గావించి, తన పదవిని స్థిరీకరించుకున్న క్రుశ్చేవ్ హయాంనే పరిశీలించవలసి యున్నది.


క్రుశ్చేవ్ హయాంలో జరిగిన పనులు: (1) స్పుత్నిక్ - లూనిక్ (బాలచంద్ర ప్రభలు, బాలసూర్య ప్రభలు) కార్యక్రమాలు, (2) సప్తవర్ష ప్రణాళిక, (3) మికోయాన్ శాంతియాత్ర, (4) పోలండ్ - హంగరీ, (5) యుగోస్లావియా గాథ, (6) పార్టీలోని విరోధులపై దండయాత్ర, (7) చైనా, (8) పాస్టర్‌నాక్.

పరిశీలించాం పట్టండి: (1) స్పుత్నిక్ — లూనిక్ ప్రత్యేకంగా క్రుశ్చేవ్ అధికారానికి సంబంధించిన సంగతులు. యుద్ధానంతరం పట్టుబడిన జర్మన్ సైంటిస్టులు, రష్యాసైంటిస్టులు కలసి నెరవేర్చిన కార్యాలవి. (2) సప్తవర్ష ప్రణాళిక మెచ్చదగినది. ఇందులోనూ క్రుశ్చేవ్ ప్రత్యేకత లేదు. కమ్యూనిస్టుపార్టీ పక్షాన ఎవరు గద్దెక్కినా చేయవలసిన కార్యక్రమం అది. కాని అట్టికార్యాన్ని నడపడంలో చురుకుదనం చూపిస్తున్నాడు క్రుశ్చేవ్. ఈ ప్రణాళిక ద్వారా, ఉత్పత్తిలో అమెరికాను మించాలని రష్యా పట్టుదల. ఈ పట్టు నెగ్గినా, అమెరికా సామాన్య ప్రజలనుభవించే సౌకర్యాలనందుకో డానికి రష్యా ప్రజలకు చాలకాలం పడుతుంది. ఈ సంగతి క్రుశ్చేవ్ ఎరుగును. అతడు వాస్తవికతను గుర్తించగలడు.

(3) మికోయాన్ యాత్ర తెలిసినదే. దానివలన ఫలితమేమీ రాగలదు. క్రుశ్చేవ్ విజేత అని యిది రుజువు చేస్తున్నది. (4) పోలండ్ గోముల్కా నాయకత్వాన క్రుశ్చేవును ధిక్కరించింది. క్రుశ్చేవే సర్దుకున్నాడు. పోలండ్ దక్కింది. హంగరీలో కమ్యూనిస్టులే మొదట విప్లవాన్ని లేవదీసినారు. అక్కడ అపలింకెవరున్నారు? కాని కమ్యూనిస్టులు తమ మామూలు పద్ధతిలో దానిని అణుప్రలోకి తేలేకపోయినారు. రష్యాపై ద్వేషం విపరీతమయింది. ఈ దుష్టరి రష్యా నుండి స్వేచ్ఛకై ప్రతిఘటించిన జనానికి తృప్తి లేకపోయింది. అందుకు గాను నాగులేర్పడి వాడు. హంగరీ తిరుగుబాటును క్రుశ్చేవ్ అణచగలిగినాగాని అది అరసికే మాయని మచ్చగా నిల్చింది. 5) యుగోస్లావియాతో ఒకసారి పునర్మిలన — మళ్లీ — జగడం, బద్ధవిరోధం రావడంతో క్రుశ్చేవ్ పరపతి రాజనైతికంగా చాల దెబ్బతిన్నది. ఆ కౌగిలింత, ఈ కీచులాట్ల గోత్రాలు — రెండూ అవసరమే లేకుండెను.

(6) పార్టీలోని విరోధులపై దండయాత్ర ఆకస్మికంగా సాగింది. క్రుశ్చేవ్ అభిప్రాయాలను వారేగాక, చైనా నియంత మావో కూడా ఒప్పలేదుగదా! అంతేగాక చైనాను గాదని అమెరికన్లతో శాంతిచర్చలు జరిపే క్రుశ్చేవ్‌చర్యనుగూడా మావో ఖండించెనుగదా! మావో దెబ్బకు, తిరిగి స్టాలినిజమును కొంతవరకు క్రుశ్చేవ్ అనుసరించవలసివచ్చెను. కాగా పెకింగ్ వెళ్ళి మావోతో కలిసి సంయుక్తంగా అమెరికా మిత్రమండలిని గట్టిగా తెగిడిస్తూ ప్రకటన చేయవలసివచ్చెను. ఈ ఆక్రోశం పట్టలేక కాబోలు, చైనాలోని కమ్యూన్ సంస్థలను అటవిక వ్యవహారంతో సమానంగా జమకట్టి క్రుశ్చేవ్ మాట్లాడింది! చైనీయులు నిలదీసి అడిగితే, అట్లా అనలేదనో, తానన్నది అట్లాగాదనో సమాధానం చెప్పుకుంటాడేమో! అదట్లా వుండనీయండి. మాలటోవ్, బుల్గానిన్ బృందం మావోకంటె విన్నగా చేసిన అపరాధం ఏముంది! (మావో రష్యాలో లేడుగనక క్రుశ్చేవ్ కందలేదు.


—కారవ 10వ పేజీలో



ఢిల్లీ చాణక్యపురిలో - ప్రాచీన అధునిక వాస్తుశిల్ప సమన్వయ పద్ధతిలో అత్యంత రమణీయంగా నిర్మింపబడిన అమెరికా రాయబార కార్యాలయ భవనం.



అమెరికా కార్యాలయ నూత్నభవనం సొబగులను తిలకిస్తున్న ప్రధాని నెహ్రూ, శ్రీమతి ఇందిరగాంధి. వారిప్రక్కన అమెరికా రాయబారి శ్రీ బంకర్‌ను చూడవచ్చు.



పెద్దల అభిప్రాయాలు

సహకార వ్యవసాయం మనదేశానికి తగదు

ఆచార్య రంగా, మున్షీగార్ల విస్పష్ట ప్రకటనలు

ఢిల్లీలోని చారిత్రక సంఘం ఆధ్వర్యాన "పాత కొత్త నియంతృత్వాలు" అనే అంశంపై ప్రసంగిస్తూ, సహకార వ్యవసాయం గురించి నాగపూర్ కాంగ్రెసు చేసిన తీర్మానమును శ్రీ కె. యం. మున్షీగారు నిశితంగా విమర్శించారు. అట్లే, పంజాబు రాష్ట్ర కర్షక మహాసభలో అధ్యక్షోపన్యాసం యిస్తూ, వచ్చే జనరల్ ఎన్నికలవరకు నాగపూర్ కాంగ్రెసు వివరించిన వ్యవసాయ విధానాన్ని వాయిదా వేయమని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పార్లమెంటు కాంగ్రెసుపార్టీ కార్యదర్శి ఆచార్యరంగా విజ్ఞప్తి చేశారు.

మున్షీ హెచ్చరిక

"తన చాలెడుభూమిని తన ప్రాణంకంటె మిన్నగా రైతు చూసుకుంటాడు. ఆ కాస్త భూమిని తనంతట తాను సహకార వ్యవసాయ క్షేత్రాలకి రైతు యివ్వడు. ఇప్పటికంటె ఎక్కువగా పంటలను పండించే లక్ష్యాన్ని సాధించడానికి సహకార వ్యవసాయ విధానం వినియోగపడదు. ప్రపంచంలో ఎక్కడాకూడా సహకార వ్యవసాయ విధానంవల్ల పంటలు ఎక్కువకాలేదు. పోతే భారతదేశంలోకూడ సహకార వ్యవసాయ విధానం విఫలమైనది. నేను దీనిపాటు చెప్పడం లేదనుకుంటా. మదరాసు, పంజాబ్ వంటి ప్రాంతాలలో యీ ప్రయోగాన్ని అమలు జరిపారు. విఫలమైనందున అంగటితో వదలివేశారు. ఇది జరిగిన యదార్థం.

"మనది బీదలదేశం. ఇటువంటి దేశంలో పంటలు యెక్కువగా పండించడానికి చిన్నచిన్న రైతుల వ్యవస్థయే ఇంకా చాలకాలం దాకా ఉపయోగపడుతుంది.

"తీర్మానాలను ఆమోదించినంత మాత్రాన, శాసనాలను చేసినంతమాత్రాన భూవసతిలేని కార్మికులను, నిపుణులైన వ్యవసాయదారులుగా మార్చివెయ్యలేము. సహకార వ్యవసాయ విధానంగురించి కాంగ్రెసు యిటీవల ఆమోదించిన తీర్మానం నియంతృత్వం తప్పదు అనే పరిస్థితిని తీసుకువచ్చే తీర్మానంగా తోస్తోంది. అవసరమైన మార్పులు చేయకుండా విజయవంతంగా ఆ తీర్మానంలోని కార్యక్రమాన్ని అమలుజరపడం సాధ్యం కాదు. తగినంత వస్తుసంపద లేదు. శిక్షణ పొందిన వ్యక్తులు లేరు."

తనపై ప్రధాని శ్రీ నెహ్రూ చేసిన విమర్శకు జవాబుచెపుతూ, ఆయన తన మాటలను సరిగా అర్థంచేసుకోలేదనీ, నిపుణులచే దర్యాప్తు జరిపించి తన వాదం సరికాదని రుజువుచేయమని శ్రీ మున్షీ కోరారు. రైతులను వారిఅభీష్టానికి విరుద్ధంగా ఉమ్మడి సహకార వ్యవసాయ క్షేత్రాలకు నిర్బంధంగా ఒప్పించే అవకాశముండదనీ; శ్రీ నెహ్రూలాంటి వ్యక్తితో బహిరంగంగా వాదోపవాదాలకు దిగడం తనకు అంత సంతోషకరమైన విషయం కాకపోయినప్పటికీ, ఆ పని చేయక తప్పటంలేదని శ్రీ మున్షీ గారన్నారు. నాగపూరు మహాసభ నిర్ణయాలను గట్టిగా ప్రతిఘటించవలసిన "పవిత్ర కర్తవ్యం" స్వాతంత్ర్యాభిలాషులందరిపైన కలదని శ్రీ మున్షీ చెలిబుచ్చారు. మున్షీ ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నరు, భారతప్రభుత్వ మాజీ వ్యవసాయమంత్రి అనే విషయం పాఠకులకు తెలిసినదే.

ప్రజాభిప్రాయం తీసుకోండి!

రంగాగారి సూచన

"ప్రస్తుత వ్యవసాయపద్ధతివల్ల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో అత్యుత్తమ ఆర్థిక ఫలితాలు కలుగుతున్నాయి. అందువల్ల దానిని మార్పుచేయరాదు. ప్రస్తుత పద్ధతిలో ఒకరిని దోచడం అనేదిలేదు. మితిమీరిన ఖర్చులు లేవు. పెట్టుబడిదారీ లేదా సోవియట్ ఆర్థిక రంగాలలోని అపచారాలు లేవు. రైతుల రాజకీయ, ఆర్థిక వ్యవహారాలపై అధికపెత్తనం సంపాదించడానికే మన ప్రజాస్వామ్య మంత్రులు స్వతంత్ర కమతాలస్థానే సమష్టి వ్యవసాయాన్ని ఏర్పాటు చేయాలని చూస్తున్నారు.

"భూసంస్కరణలకు సంబంధించి నాగపూర్ కాంగ్రెసు విధానం ప్రజాస్వామ్యవాద ప్రాథమిక సూత్రాలకు భిన్నంగావుంది. సోవియట్ లో మాదిరిగా ప్రభుత్వ స్వామ్యాన్ని నెలకొల్పాలన్న తమకోరికకు కర్షకులు రాజకీయ, ఆర్థిక బానిసలు కావాలని మన విధానకర్తలు అభిలషిస్తున్నారు. సమష్టి వ్యవసాయంవల్ల రైతుకు ఆర్థిక స్వాతంత్ర్యం నశిస్తుంది. రైతులు స్వేచ్ఛగా తమ పొలాలను సాగుచేసుకొనడానికి అవకాశం ఉండదు. ఇంకవారు స్వేచ్ఛగా జీవించే వీలుండదు; వారు తమ కుటుంబాలతో కలసి వుండే హక్కుకూడా వుండదు. ప్రభుత్వ యంత్రాంగానికి రైతులు బానిసలౌతారు. మేనేజరు నియమించే పెత్తందారులవద్ద రైతులు పనిచేయాలి. మేనేజర్లు ప్రభుత్వానికి సంబంధించిన రాజకీయ, లేదా ఆర్థిక ఏజెంట్లుగా వుంటారు. ఇక ఉత్పత్తిలో రైతుకు స్వాతంత్ర్యం వుండదు."

వచ్చే ఎన్నికలలో ప్రజలనుండి క్రొత్త ఆదేశం వచ్చేవరకూ, నాగపూర్ కాంగ్రెస్ వివరించిన వ్యవసాయవిధానాన్ని అమలు చేయరాదని, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలకు శ్రీ రంగాగారు సూచనచేశారు.

ఉత్తరప్రదేశ్ భూ పరిమితులు

50 ఎకరాలు గరిష్ఠపరిమితి

నెహ్రూ రాష్ట్రమైన వుత్తర ప్రదేశ్‌లో 50 ఎకరాల భూమి కుటుంబ గరిష్ఠపరిమితిగా నిర్ణయింపబడుతున్నది. సోదరులు వేర్వేరు కుటుంబాలుగా పరిగణింపబడుతారు. ఈపరిమితుల నిర్ణయం నుండి తోటలను మినహాయిస్తారట.

వీటికంటె ముఖ్యమైన విషయం – సహకార వ్యవసాయాన్ని రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తేతప్ప – నెత్తిన రుద్దబోమని ఆ రివిన్యూమంత్రి శ్రీ చరణసింగ్ హామీయిచ్చారు. ఈమాత్రం ధైర్యం తక్కిన రాష్ట్రాల మంత్రులకు లేకపోవడం దేశ దురదృష్టం.

గూడూరు వార్తలు

* * * మా విలేకరి * * *

రైల్వేస్టేషన్ తనిఖీ

దక్షిణరైల్వే మేనేజరు శ్రీ ఏ. సి. ముఖర్జీ వివిధశాఖల ఉన్నతాధికార్లతో కలసి గతనెల 20 తేది గూడూరువిచ్చేశారు. గూడూరు నుండి విజయవాడవరకు రైల్వే మార్గమును తనిఖీచేసి, తిరుగా 21 తేదికి గూడూరు చేరుకొని యిచ్చటనే మకాంచేశారు. 20 తేదిన ప్లాట్‌ఫారంమీద క్రొత్తగా కట్టబడిన శాఖాహారభోజన ఉపాహార భవనాన్ని, 22 తేది స్టేషన్ ఆవరణలో జరిగిన, జరుగుతున్న వివిధ పునర్నిర్మాణాల కార్యక్రమాలను పరిశీలించి, సంతృప్తి వెలిబుచ్చారు. స్టేషన్ ఆవరణంలోని దురాక్రమణలను తొలగించుటకు చర్య తీసుకోవలసినదిగా రైల్వే అధికారులకు జనరల్ మేనేజరు ఆదేశించారు. నాయుడుపేట, సూళ్లూరుపేట స్టేషన్లనుకూడ తనిఖీచేశారు. సూళ్లూరుపేటస్టేషన్ పునర్నిర్మాణ ఆవశ్యకతను రైల్వేఅధికారులు గుర్తించడం అవసరం.

గూడూరు మున్సిపాలిటి

గతనెల 31 తేది ఉదయం ఛేర్మన్ శ్రీ పసుపులేటి సిద్దయ్యనాయుడు గారధ్యక్షతన జరిగిన పురపాలక సంఘ సాధారణ సమావేశంలో, 1959–60 సం||పు రివైజుడు బడ్జెటును చర్చించి, కమిషనర్ శ్రీ కె. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావుగారి నివేదికను ఆమోదించారు.

1959–60 బడ్జెటు అంచనాలో జమపద్దు రు. 65,455 లు నిల్వతో ప్రారంభమగును. మొత్తం జమలు రు. 2,47,354 లు. పెట్టుబడి పద్దులు రు. 50,000 లు. ప్రాథమిక విద్యకుగా రు. 10,000 లు, వీధి దీపాలకుగా రు. 25 వేలు, పోగా నికరాదాయం రు. 1,85,254 లు అని అంచనా వేయబడింది. ఖర్చు పద్దు రు. 1,83,672 లు అని అంచనా వేయబడింది. పెట్టుబడి పద్దుక్రింద కేటాయించబడిన రు. 1,29,000 లలో సిమెంటు రోడ్లకు రు. 25 వేలు, తారురోడ్లకు రు. 20 వేలు, సిబ్బందుల గృహనిర్మాణమునకు రు. 30 వేలు ముఖ్యమైనవి.

నీటిసరఫరా పథకంక్రింద మంజూరైన రు. 3 లక్షలు పెట్టుబడి ఖర్చులక్రింద జమచేసుకొని, పదరు మొత్తమును, ప్రభుత్వ ఆరోగ్యశాఖ పథకంక్రింద చూపబడింది.

మున్సిపాలిటీ ఆర్థికస్థితి చక్కగా వుండడం, అందుచే క్రొత్తపన్నుల విధింపు అవసరం గాక పోవడం హర్షించదగిన విషయం.

ప్రభుత్వోద్యోగుల దీక్షాదినము

గూడూరు తాలూకా నాన్‌గెజిటెడ్ ఉద్యోగులసంఘము, ఉపాధ్యాయ సంఘము, నాల్గవతరగతి సిబ్బందుల సంఘము ఏకంగాకలసి పే కమిటీవారి సిఫారసులను నిరసిస్తూ యీనెల 1 తేది "దీక్షాదినము"ను జరిపారు. ఉ 8 గం.కు గూడూరు తహసీలుదారు శ్రీ ఈ. బాబురావు పతాకావిష్కరణతో, కార్యక్రమం ప్రారంభమైనది. సాయంత్రం తాలూకాఫీసునుండి ఒక పెద్ద ఉత్సవంతో ప్రభుత్వోద్యోగులు పట్టణంలోని ప్రధాన వీధులగుండా వెళ్ళి, ధర్మరాజుల స్వాములవారి దేవాలయ మైదానంలో చేరుకున్నారు. అచ్చట శ్రీ పొన్నలూరు కోటారెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీయుతులు వి. రామేశ్వరరావు, విశ్రాంతి ఆత్రేయ, వి. నాగభూషణం, ఎమ్. కృష్ణయ్యగారలు, పే కమిటీ సిఫారసువల్ల ఏ ఉద్యోగికి ఎట్టి ప్రయోజనం కలుగలేదనీ, ఇందుకుగా ప్రజలపై పన్నుభారం మోపవలసిన అవసరంలేదని చెప్పారు. శాసనసభ్యులుకూడ కృషిచేసి తమపట్ల ప్రభుత్వం సానుభూతితో వ్యవహరించునట్లు చూడాలని కోరారు.

పిల్లల లివరు, స్ప్లీన్ వ్యాధులకు

జమ్మివారి 'లివర్‌క్యూర్'

మా ఖాతాదారుల సౌకర్యానికి, లాభానికి యీ దిగువ కనుపరచిన ప్రదేశాలలో ప్రతి మాసం నిర్ణీత తేదీలలో, సలహాలు పొందుటకు మా డాక్టరు అందుబాటులో వుండును.

ప్రదేశము:	తేది:		అడ్రసు:
నెల్లూరు	6	ఉదయం 9 గం||నుండి 11 గం||వ.	అజంతా హోటల్ - ట్రంకురోడ్డు
సికింద్రాబాద్ Dn.	8	,, 9 నుండి 12 వ.	తాజ్ మహల్ హోటల్ - సరోజినీదేవిరోడ్డు
హైద్రాబాద్ ,,	9	,,	న్యూతాజ్ మహల్ హోటల్ - సుల్తాన్‌బజార్
తెనాలి	12	ఉదయం 9 గం||నుండి 11 గం||వ.	కన్యకాపరమేశ్వరీ సత్రం
గుంటూరు	14	,,	మెడికల్ స్టోర్సు - కొత్తపేట
మచిలీపట్టణము	16	,,	ఆనందఫార్మసీ - కెమిస్ట్సు - మెయిన్‌రోడ్డు
రాజమండ్రి	19	,,	ఈశ్వరదాసు & కో., జండుకంపెనీ ఏజంట్లు - 3/101, ఇన్నీసుపేట.
భీమవరం	20		ప్రసాద్ సన్సు అండ్ కంపెనీ - సందులసాపు
కె. పెద్దాపూర్	15	ఉ|| 9 గం|| మొ|| 11 గం|| వరకు - సా|| 4 గం|| మొ|| 6 గం|| వరకు	మెసర్సు సిటీ కెమిస్ట్సు - సార్బి
ఖరగ్‌పూర్	4	ఉ|| 9 గం|| మొ|| 11 గం|| వరకు - సా|| 3 గం|| మొ|| 5 గం|| వరకు	యునైటెడ్ మెడికల్‌స్టోర్సు - N. T. E. 155, రైల్వేమార్కెటు.

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు, మద్రాసు

బ్రాంచీలు

గుంటూరు కృష్ణమూర్తి బిల్డింగ్సు, 17/329, నాగేశ్వరరావుపంతులురోడ్డు - గాంధీనగర్ పోస్టు - విజయవాడ.

సి.అగెంటిహాటెసి - విజయనగరంసిటీ—132/1, మహాత్మాగాంధిరోడ్డు - కలకత్తా.

పల్లెలు

కావలిలో గురుపూజ

—o—

శ్రీ కోదండరామయ్యగారి చిత్రపటావిష్కరణం: విద్యార్థుల సత్కారం: పంచాయితీ సన్మానం

కావలి హైస్కూల్లో హెడ్మాస్టరుగా 13 సంవత్సరాలు అవిచ్ఛిన్నంగా సేవలొనర్చి పదవీ విరమణచేసిన శ్రీ యర్రగుండపాటి కోదండరామయ్య రూపపటాన్ని పాతవిద్యార్థులు, పారమఖ్యులు 26 తేది హైస్కూలు భవనంలో పెలకొల్పి, వారిని ఘనంగా సత్కరించారు. పభకు జిల్లాబోర్డు మాజీ అధ్యక్షులు శ్రీ ఎన్. చెంచురామానాయుడుగారు అధ్యక్షత వహించారు. శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ, కోదండరామయ్యగారి బోధనావిధానమును, క్రమశిక్షణా విధానమును, మూడు దశాబ్దములపాటు వారు గావించిన వైజ్ఞానిక కృషిని శ్లాఘించారు. ఆనుభవపాఠాలను వుపాధ్యాయులు నిర్మొహమాటంగా విద్యారంగం నుండి తొలగిపోతున్నందుకు విచారం వెలిబుచ్చారు.

తర్వాత సన్మానపత్రిక, రూ 116 లు రజితపేటికలోవుంచి, శ్రీ శ్రీరామగిరి రామమూర్తిగారు పంఘపక్షమున కోదండరామయ్యగారికి సమర్పించారు. పంచాయితీ తరఫున, అధ్యక్షులు శ్రీ కేమిరెడ్డి అయ్యపరెడ్డిగారు, సన్మాన పత్రాన్నిచ్చారు. శ్రీయుతులు కోట సుబ్రహ్మణ్యం, ఆకెళ్ళ కార్జునం, వంకారెడ్డిగారలు ప్రశంసా పద్యకుసుమాంజలులర్పించారు. శ్రీ కపవరాజు సుందరరాజారావు, పి. చెన్నారాయుడు, ఆర్. రామచంద్రరావుగారలు పంతులుగారి గుణగణాలను పశంసిస్తూ ప్రసంగించారు. హనుమంతరావుగారు పంపేశాలు చదివి వినిపించారు.

కోదండరామయ్యగారు సన్మానానికి కృతజ్ఞతా వెల్లడించిన పిదప, కార్యదర్శి కేసరి సుందరరామశర్మగారు వందనములు చెప్పిన తర్వాత, పాతవిద్యార్థిని యం. నాగమణిగారి హృద్యమైన ఫిడేలు వాద్యకచ్చేరితో సభ ముగిసింది.

నిరుద్యోగానికి బలి!

కనిగిరి యువకుని ఆత్మహత్య

రెండేళ్లనాడు హయ్యరుగ్రేడు పాసయి, వుద్యోగంకొరకు తిరిగితిరిగి వేసారి, నిరుద్యోగిగా అవమానం భరించలేక, ఈర్ల గురవయ్య అను యువకుడు గత 6 తేది అగ్ని ద్రావకం పుచ్చుకొన్నాడట. కనిగిరి, నెల్లూరు ఆస్పత్రులలో చికిత్సకు చెర్పించబడి, నయంగాక చివరన ఆసుపులు బాసినాడు.

నిరుద్యోగానికి కుంది యీ విధముగా ఎన్ని లేతహృదయాలు బలియవుతున్నవో!



రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో తాలూకాఫీసు ఆవరణములో జరిగిన అన్నదానం. కలెక్టరు, నెల్లూరు డిప్టీకలెక్టర్లు చిత్రంలో కలరు.

ఉదయం రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో పాఠశాల విద్యార్థులు, హెడ్మాస్టరు శ్రీ కామేశ్వర రామస్వామిరావుగారి అధ్యక్షతన నూత్నశస్త్రములు, దండి పథ్లెరము, రెండు నూటపదవొల్లతో కోదండరామయ్యగారిని సత్కరించారు. —శర్మ.

* * *

రావూరు ప్రేమిమండలి

రిపబ్లిక్ దినోత్సవంరోజు హైస్కూలు ఆవరణంలో శ్రీ యర్రమిల్లి కామేశ్వరరావుగారి అధ్యక్షతన హిందీ మహాసభ జరిగింది. అధ్యక్షులు రిపబ్లిక్ దినోత్సవ సమయంలో హిందీ ప్రేమిమండలిని స్థాపించుటలోని విశేషతను, హిందీ అభ్యసించవలసిన అవశ్యకతను వివరిస్తూ, దక్షిణదేశంలో శ్రీ దయానంద సరస్వతి, శ్రీ స్వామిసత్యదేవు ప్రభృతులచే నలభైఏండ్లక్రితమే హిందీ ప్రచారం ప్రారంభించ బడిందని చెప్తూ, యీ మండలిద్వారా అందరూ హిందీ నేర్చుకోవలసిందిగా వుద్బోధించారు. దక్షిణాంధ్ర మండల హిందీ సంఘ కార్యదర్శులు శ్రీ చంద్రభట్ల ఆప్పన్నశాస్త్రిగారు హిందీని, ప్రాంతీయ భాషలకు విరోధంకాదని పరస్పర సహకారంతో రెంటి అభివృద్ధికి కృషిసలుపవచ్చునని నుడివిరి. తర్వాత డిప్టీ తాసిల్దారు వెంకటరత్నంగారు మాట్లాడారు. సిమ్మట శ్రీ ఏటూరు ఆంకిరెడ్డిగారు అధ్యక్షులుగా; శ్రీ యం. యస్. మూలకొండయ్య వుపాధ్యక్షులుగా; శ్రీయుతులు దోర్నాదుల లక్ష్మీశ్వరసింహం, మూరిపాటిలింగరాజాగారలు కార్యదర్శులుగా ఒకకమిటీ ఏర్పడింది.

ఉదయం తాసిల్దారు కోటయ్యాచారిగారు జండా ప్రతిష్ఠించారు. రాత్రి 'పెళ్లిచేయి నింగు' నాటకం ప్రదర్శింపబడింది.

—కార్యదర్శి.

* * *

పొట్లపాడు మేళా

కామయోగి తిరుపాళ్ళ సందర్భంలో, దర్శి సమితాధిపతి శేంద్రమువారి అధ్యక్షతన, గత 26, 27 తేదులలో మేళా మహోత్సవం జరిగింది. శ్రీ నుమము కాశిరెడ్డిగారు మేళాను ప్రారంభించారు. నుమము గోవిందరెడ్డిగారు జండా ఎగురవేశారు. ఈ సందర్భంలో వ్యవసాయము, పరిశ్రమలు, పాంపుశ పంతోషము, ఆరోగ్యము, పశుపోషణము సంబంధించి వివిధ ప్రదర్శనములు ఏర్పాటుచేయబడినవి. ఆటలు, వైజ్ఞానిక పరిదర్శనలు తదితరములుండు పోటీలు జరిగినవి. పదివేలమంది పజలు యీ పర్వదినములో పాల్గొన్నారు. ఆరవల్లిపాడు చెన్నారెడ్డి, వెంకటనరసింహంగారల ఆధ్యక్షతన జరిగిన సభలలో బి.డి.ఓ. కె. వి. రంగయ్య తదితర వుద్యోగబృందము, అవంచ విశ్వేశ్వరాధనము, నుమము కాశిరెడ్డి ప్రభృతులుపన్యసించిరి.

—కొనవ 11 వ పేజీలో

జనవాణి

ఈ శీర్షికక్రింద వివిధ సమస్యలనుగూర్చి పాఠకులు చర్చించవచ్చు. తమ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెలిబుచ్చవచ్చు. వ్యక్తిగత దూషణలకుమాత్రం యిది వేదికకాదు. —సం. జ. వై.

పల్లెటూరి బడిపంతుళ్లు


మూడుసంవత్సరాలు పూర్తిఅయిన పెంటనే ఉపాధ్యాయుడు కోరుకున్నా, గ్రామస్థులు అర్జీపెట్టినా, అధికారులు వ్రాసినా పూర్వం, పల్లెటూరి బడిపంతుళ్ల బదిలీలు జరుగనుండెడివి. కాని నేడని పాటింపబడుట లేదు. అప్రస్తుతవల్ల తదితర కుటుంబ ఇబ్బందులవల్ల, మార్పుకావలెనని కోరినప్పుడుకూడ జరుగుటలేదు. అందువల్ల పల్లెటూరి ఉపాధ్యాయులు తమ పిల్లలకు మాధ్యమిక, ఉన్నతవిద్య చెప్పించుకోలేక పోతున్నాను. పస్తుతం పట్టణాలలోవుండు ఉపాధ్యాయులను పల్లెలకు మార్చిఆయినా పల్లెటూరి బడిపంతుళ్లకు మేలుచేయగోరుతున్నాము. హైస్కూలువుండే కేంద్రాలకు మూడుమైళ్ల ప్రాంతంలోవున్న గ్రామాలకు మూడేండ్లకు తప్పనిసరిగా బదిలీజేసి పల్లెటూరి ఉపాధ్యాయుల తమ పిల్లలకు చదువు చెప్పించుకొనే వసతికల్పించవలసినదిగా విద్యాశాఖాధికారులకు విజ్ఞప్తిచేస్తున్నాను.

పెదగోగులపల్లె, కనిగిరి తా. —షేక్ నాగూర్‌సాహెబ్

దొనకొండకు బస్సురూటు

దొనకొండరోడ్డు పనిత్వరగా పూర్తయినప్పటికీ, బస్సురూటు మాత్రం పెట్టబడి పోవడం విచారకరం. ఇంతకంటే అధ్వాన్నపు రోడ్లలోకూడా బస్సులు నడుస్తున్నవి కాని దొనకొండ రోడ్డులోలేవు. పజలు నిప్పుల మీదపాలైవున్నారు. ఈబస్సురూటు 60 మైళ్ళ నిడివి కలిగివుంది. ఈ మార్గంమధ్య చివరిట్ల నుండి మొగళ్లూరువరకు మాత్రమే బస్సులు నడుస్తున్నాయి. కొనం 20 మైళ్ళ ప్రాంతం బస్సు సౌకర్యం పొందలేదు. గొల్లకొండకు బస్సురూటుకేస్తే, మొగళ్లూరునుండి దర్శి గుంటపేట, అటు దోర్నాల, దర్శి తాలూకా

—కొనవ 10 వ పేజీలో



తారు, సిమెంటురోడ్లు వగైరా పనులకు టెండరు నోటీసు

* * *

గూడూరు మునిసిపల్ కమీషనరు గారిచే కాంక్రీటురోడ్లు - సిమెంటురోడ్లు - పర్మినెంటుబాలవలం కట్టుట వగయిరా పనులకు 12—2—59 తేది సాయంత్రము 4—00 గం॥ లోగా చేయవచ్చు సీలంచేసిన టెండర్లు తీసికొనబడును. టెండరుదార్లు వివరములను, టెండరు షెడ్యూల్సును ఆఫీసు పని చేయు కాలములో పొంద వచ్చును.

—కమీషనరు.

మునిసిపల్ ఆఫీసు, గూడూరు.



ఆంధ్రప్రదేశ్‌కు ఏజెంట్లు:-
సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్
విజయవాడ - సికింద్రాబాదు.

రేపల్లె డి॥ ము॥ కోర్టులో

O. S. 202 of 56. E. P. 566 of 58.

గూడవల్లి గ్రామం తా॥ శ్రీ లక్ష్మీనృసింహ స్వామివారి దేవస్థానం Represented by Executive Officer —వాది.

(1) ఘంటా వెంకయ్య
(2) గోగినేని వెంకయ్య } —ప్రతివాదులు.

వాదితరపు షెడ్యూలు:-

గుంటూరు డి॥ చెరుకుపల్లి సబ్ డి॥ ఇలాకా గూడవల్లి గ్రామంలోని 1.వ ప్రతివాది తా॥ యీ డిక్రి బాకీకింద జప్తుఅయినట్టి యేలము ఖాపలసిన ఆస్థివివరము:-

(1) డి. నె 128/2 ది, రూ. 35—1—0 లం శిస్తుగల య. 5—34 ట్లలో యీఖాన్యమూల రూ. 12—0—0 లం శిస్తుగల య 2—00 ట్లకు హద్దులు:. [తూ] ఘంటా రామచంద్రయ్య వగైరాభూమి [ద] కొడాలి కిష్టయ్యభూమి [ప] రాయిని పెదనోవిందు వగైరా భూమి [వు] గోగినేని కుటుంబయ్య భూమి. యీ హద్దులమధ్య య 2—00 ట్లు తోటి మాగాణి భూమి. పర్కాఱుధర రూ. 6000/- లం.

(2) డి. నె 317/1 ది, రూ. 3—0—0 లం శిస్తుగల య 1—50 ట్లలో: [తూ] బజారు [ద] గోగినేని వాసుదేవుణం స్థళం [ప] గోగినేని దశంధరామయ్య స్థళం [వు] గోగినేని శాతియ్య స్థళం. యీ హద్దుల మధ్య య 0—85 ట్లు యిళ్లస్థళం. ఇందులోని పెంకుటిల్లు, రాతి ప్రహరిగోడలు, తల్పాలు, దర్వాజాలు, టిక్కీలు, ఆలమరలు వగ. పర్కాఱు పాట రూ. 2000/- లం.

N. B: ఇష్టిహారు దాఖలా 2.వ ఆయిటం ఆస్థిని 12—9—58 తేదిన 1.వ ప్రతివాది వగైరాలు చేసుకొనిన భాగం పంపకాలు అయియున్నది. సదరుభాగం పంపకం లాభాదిన్ని పరితిఫల హక్యమై యున్నది. లోఖదపుపరంలేదు.

తేది హైదరాబాదు 9.2.59 F. H. 10.2.59

—గోగినేని బాపిజాధిం - వాదిపక్షం.

జమీన్‌రైతు

శ్రీ విలంబి, పుష్య బహుళ చతుర్దశి
17 మాఘం, 1880. (6—2—1959)

శ్రీమతి ఇందిరాగాంధి

శ్రీమతి ఇందిరాగాంధి-అందరు వూహించినట్లుగానే-కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకొబడినారు.

ఈ మహోన్నత గౌరవాన్నందుకున్న భారతీ పౌరమణులలో, పేరు పొల్గవారు. ఆసీ బిసెంటు, సరోజినీనాయుడు, నెల్లీసేన్‌గుప్త గారలం ఆతంలో కాంగ్రెస్ అధ్యక్ష స్థానాన్ని అలంకరించారు. ఇప్పుడు, యీ అపూర్వావకాశం ఒక మహిళకు లభించడమేగాదు, ఆమె యువతరానికి చెందివుండడం యింకొని ప్రత్యేకత. కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఎన్నికైన శ్రీమతి ఇందిరాగాంధీగారికి మా అభినందనలు.

శ్రీమతి ఇందిర, ప్రధానమంత్రి పుత్రిక అనే అస్త్రంతో కాంగ్రెస్ అధ్యక్షురాలవుతున్నదనుకోవడం పొరపాటు. కాంగ్రెస్‌వాదిగా ఆమెసేవ తిక్కుకైనదిగాదు. స్వాతంత్ర్యోద్యమంలో యిరవై సంవత్సరాల వయస్సునుండే ఆమె జైలుకెళ్లింది. ఒక్కమాటలో చెప్పవలెనంటే ఆమె కాంగ్రెస్‌లో పుట్టింది, కాంగ్రెస్‌లోనే పెరుగుతున్నది. అంతేగాదు శ్రీమతి ఇందిరాగాంధి పలు విదేశాలలో విస్తృతంగా పర్యటించిన మరొక భారతీయమహిళ లేదేమో! దేశ విదేశాంక రాజకీయాలం మూలంకపంగా తెలిసిన విదుషీమణి శ్రీమతి ఇందిర. అందువల్ల ఏదృష్టితోచూచినా ఆమె కాంగ్రెస్ అధ్యక్షతకు తగివుంటుంది. ఇటీవల అధ్యక్షులైన ఎవ్వరికీ తీసిపోదుగూడా!

అయితే నేటి కాంగ్రెస్ కలుషిత రాజకీయాలలో, యింతవరకు దూరంగావుంటున్న ఆమె, ఒక్క సారి వచ్చి చూకడం—శీఘ్రతోయబడడం ఎంతవరకు తోరదగినదనేది ప్రశ్న. కాంగ్రెస్‌లోసేవ పన్నగిలింది; అధికారపిపాస, పదవీవ్యామోహం పరివ్లు త్రొక్కుతున్నని. అనధికార కాంగ్రెస్ వర్గానికి అధికార కాంగ్రెస్ నాయకులకు ఎడమొఖం పెదమొఖంగా వుంటున్నది. ముఠాల ప్రాబల్యం హెచ్చి, పరిపాలనమీదగూడా వాటి ప్రభావం ప్రసరిస్తున్నది. కాంగ్రెస్ ఆంతరంగిక తగాదాలతో వీధికెక్కని రాష్ట్రం భారతదేశంలో వున్నట్లైనాలేదు. ఈక్లిష్టపరిస్థితుల్లో శ్రీమతి ఇందిర అధ్యక్షురాలుగా వరింపబడిందనే విషయం గుర్తుంచుకున్నపుడు, అది ఆమెనం ఎంతవరకు గౌరవించడంగా వుంటుందో సందేహం కలుగుతున్నది.

రాజాస్థాన ముఖ్యమంత్రిపై; మాజీ ముఖ్యమంత్రులు నలుగురు కలసికట్టుగా బహిరంగ యుద్ధం ప్రకటించియున్నారు. ఆంధ్రలో లాగే దాదాపు నలభైమంది శాసనసభ్యులు ఎదురు తిరిగారు. పంజాబు, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలలకథ వుండనేవున్నది. అధ్యక్షురాలైన శ్రీమతి ఇందిరను పెన్నాంటనే ఎదుర్కొనేపార్టీ అంతరంగిక సమస్యలివి. ఇవి పంపూర్ణ సామరస్య కార్యక్రమాన్నిచ్చిన వాగపూరు విర్ణయాలన్నవి. ఆశయ సమైక్యతలేని కాంగ్రెస్‌నాయకులతో వీటికి సంపూర్ణ ద్వారా ఎంతవరకు బలాన్ని చేకూర్చే అవకాశముంటుందోనేది త్రొత్త అధ్యక్షురాలిని ఎదుర్కొనుచున్న మరొక క్లిష్టసమస్య.

సోమశిలకు తీవ్రఆందోళన చేయండి: గవర్నరు సలహా

నెల్లూరుజిల్లాలో గవర్నరు దంపతుల పర్యటన



ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన సచార్ పత్నీసమేతంగా శ్రీమతి లలితా సచార్‌తో కలసి, యీ నెల 4 తేది మధ్యాహ్నం ఎక్స్‌ప్రెస్‌లో నెల్లూరు వచ్చేకాం. వారివెంట అంగరక్షకుడు (ఏ. డి. సి.) కెప్టన్ పీకేంద్రసింగ్, ప్రైవేట్ సెక్రటరీ శ్రీ కులంనాయర్ తదితరు రాజభవన్ సిబ్బందికూడా వచ్చారు. గవర్నరు దంపతులు ఎక్స్‌ప్రెస్ దిగగానే వారికి కలెక్టరు శ్రీనివాసాచారి, పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఆనందరామ్ పరిచయం చేయబడ్డారు. మునిసిపల్ ఛైర్మన్ హైస్కూళ్లకు చెందిన ఇండియరు శ్రీ తిక్కవరపు కోదండరామిరెడ్డి కుమార్తె కుమారి హేమలత, శ్రీ కూటి కోదండరామిరెడ్డి కుమార్తె కుమారి స్నేహలత గవర్నరు దంపతులకు పుష్పమాలలం వేశారు. అధికారులు, అనధికారులు, పందలాది ప్రజాసమూహం స్వాగతం యిచ్చారు.

తర్వాత మున్సిపాలిటీ రహదారి బంగళాకు నేరుగా వెళ్లి అక్కడ మకాంచేశారు.

జిల్లాఅధికారులతో పరిచయం

రహదారి బంగళావద్ద జిల్లాపోలీసుసూపరింటెండెంటు శ్రీ హెచ్. ఏ. ఆయ్యర్ ప్రభృత జిల్లాఅధికారులను, ధర్మశ్రీ వి. సి. సుబ్బారెడ్డి, శాసనసభ్యులు శ్రీ ఆనం సంజీవరెడ్డి, శ్రీ కాశం వెంకటరెడ్డి, శ్రీ స్వర్ణ వేమయ్య, కాన్సులసభ్యుడు డాక్టర్ యం. వి. కృష్ణారెడ్డి, స్థానిక పత్రికాప్రతినిధులను, గవర్నరు గారికి, కలెక్టర్ పరిచయం చేశారు.

పత్రికాప్రతినిధుల సమావేశం

తర్వాత మధ్యాహ్నం 12—45 గంటలకు గవర్నరు శ్రీ సచార్ స్థానిక పత్రికాప్రతినిధులతో ఇష్టాగోష్ఠి సమావేశం జరిపారు. తన పర్యటనోద్దేశ్యమును వివరిస్తూ, సాధ్యమైనంత ఎక్కువమందితో పరిచయమేర్పరచుకొని, ప్రజల కష్టనిష్ఠురాలను తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నానన్నారు. నెల్లూరుజిల్లాలోని పదమూడు తాలూకాలలో పదితాలూకాలు వెనుకబడి దారిద్ర్యంతో కుములుతుండడము గవర్నరుగారి దృష్టికి తీసుకొనిరాగా, దారిద్ర్యము యీనాటిదికాదనీ, దానిని పారద్రోలుటకు ఒకటిరెండు ప్రణాళికల కాలంలో సాధ్యంకాదని, గవర్నరు తెలిపారు.

నెల్లూరుజిల్లాకు ప్రాణప్రదమైన సోమశిల ప్రాజెక్టు తక్షణ నిర్మాణ ఆవశ్యకతను మా ప్రతినిధి గవర్నరుదృష్టికి తీసుకరాగా, వారు మూడవ పంచవర్ష ప్రణాళికలో పై పథకమును చేర్చించుకొనుటకు యిప్పటినుంచే తీవ్ర ఆందోళన చేపించాలనీ, మండల కాపన సభ్యులు, ప్లానింగ్ కమిటీవంటి సంస్థలంకూడ పరిభుత్వానికి సోమశిలను మూడవ ప్రణాళికలో చేర్పించమని గట్టిగా సిఫారసు చేయవలసి యుంటుందని సలహా యిచ్చారు. ఈ సారి తన రెండవ పర్యటనలో వెనుకబడిన ప్రాంతమును సందర్శిస్తానని వాగ్దానంచేశారు. పరిభుత్వం కేవలం పరిజల ఏజెంటనీ, పరిభుత్వం చేయలేని పనిని ప్రజలే వ్యయంకృషితో కొనసాగించి, సహకార భావంతో మెలగాలని తెలిపారు.

నెల్లూరుజిల్లాలో సామాజిక వికాస కార్యక్రమాభివృద్ధిపల్ల వార్షికమున ప్రకటిస్తూ 31—3—1958 తేది వాటికి యీ పద్దుక్రింద ఖర్చుచేయబడిన 29 లక్షల 27 రూపాయలలో పరిజలం 11 లక్షల 45 వేలు విరాళము లివ్వడము గొప్ప విశేషమని, దేశాభివృద్ధి కార్యక్రమంలో యిది నెల్లూరు మండలప్రజల ఉత్సాహమునకు నిదర్శనమన్నారు.

బార్ అసోసియేషన్ సమావేశం

మ. 3 గంటలకు గవర్నర్ సచార్ నెల్లూరు బార్ అసోసియేషన్‌కు వెళ్లారు. కార్యదర్శి శ్రీ ఆర్. వి. గోవిందరావు గవర్నరుకు స్వాగతమిచ్చారు. గవర్నరు న్యాయవాదుల నుద్దేశించి మాట్లాడుతూ, వారితో యిష్టాగోష్ఠి జరుపుటకు వచ్చానని, ఉపన్యాసాలివ్వడానికి కాలేదని అన్నారు. సమాజంలో న్యాయవాది ప్రముఖస్థానం వహిస్తున్నాడనీ, సాంఘిక పరిణామాలను, కాలమాన పరిస్థితులను అవగాహన చేసుకుని సమాజానికి వారు మార్గదర్శకులు కావాలని సూచించారు. తమ నిత్యజీవిత కార్యకలాపాలకుతోడు, వారు తమ చుట్టుప్రక్కల వైచ్యావస్థలోనున్న తమ సోదర ప్రజానీకానికి సహాయపడవలసిన ధర్మం న్యాయవాదులపై గలదన్నారు.

కనిగిరి రిజర్వాయరు సందర్శనం

వెన్మట నెల్లూరునుంచి నేరుగా కనిగిరి రిజర్వాయర్‌వద్దకు వెళ్లారు. దారిలో ప్రతి గ్రామములో గవర్నర్‌కు ప్రజలు ఘనమైన స్వాగతమిచ్చారు. రిజర్వాయర్‌ను కలయజూచి, సంతోషము వెలిబుచ్చారు. పి. డబ్ల్యు. డి. ఎక్సిక్యూటివ్ ఇంజనీరు శ్రీ టి. యస్. యస్. మల్యాగావుగారు, వెన్నావది

—మంత్ర 7 వ పేజీలో

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

కట్టుబడిపాళెం హత్యకేసులో ముద్దాయికి ఉరిశిక్ష

కందుకూరు తాలూకా కట్టుబడి పాళెం హత్యకేసును నెల్లూరుజిల్లా సెషన్సుజడ్జి శ్రీ హెచ్. అనంతనారాయణయ్యర్ గారు విచారించి, యీ నెల 3 తేది తీర్పుచెప్తూ, ముద్దాయి చింతపల్లి హనుమయ్యకు ఉరిశిక్ష విధించారు.

కట్టుబడిపాళెం వాస్తవ్యులైన చింతపల్లి వెంకటసుబ్బయ్య తన మరదలుతో సంబంధం కలిగియుండగా, అదే స్త్రీతో వెంకటసుబ్బయ్య తమ్ముడు హనుమయ్యకూడ సంబంధం కలిగియుండేవాడని, తత్ఫలితంగా వారిరువురకు వైషమ్యమేర్పడి, 26-10-58 తేది రాత్రి అన్న వెంకటసుబ్బయ్యను తమ్ముడు హనుమయ్య గండ్రగొడ్డలితో గొంతునరికి హత్యకేసాడనేది నేరం. ముద్దాయి తను హత్య చేసినట్లు కావలి సబ్ మేజిస్ట్రేట్ ఎదుట ఒప్పుకుంటూ, స్టేట్‌మెంటుకూడ యిచ్చాడట.

ముద్దాయి హత్య చేసినట్లు భావిస్తూ, సెషన్సుజడ్జిగారు, ఇం.పీ.కోడ్ 302 సెక్షన్ క్రింద, హనుమయ్యకు ఉరిశిక్ష విధించారు.

మంత్రుల కార్యక్రమాలు

ముఖ్యమంత్రి

గతవారం ప్రకటింపబడిన కార్యక్రమం ప్రకారమే వారి పర్యటన వుంటుంది. 11 తేది రాత్రి ఆత్మకూరు కాంగ్రెస్ రాజకీయ మహాసభ అనంతరం రాత్రి తిరుపతి కొండకు పోయెదరు.

ఇరిగేషన్ మంత్రి

శ్రీ కె. వి. నరసింగరావుగారు 9 తేది ఎక్స్‌ప్రెస్‌లో నెల్లూరువచ్చి, సా. 4-30 గంటలకు కల్లూరు పంపింగుస్కీము శంకుస్థాపనోత్సవ సభకు అధ్యక్షత వహింతురు; రాత్రి నెల్లూరు మకాం.

10 తేది వుదయం 8 గంటలకు నెల్లూరులో బయలుదేరి కాళహస్తిమీదుగా సాయంకాలానికి తిరుపతికొండ చేరెదరు.

12 తేది గూడూరుకువచ్చి, మ. 12.45 కు ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాదు పోయెదరు. (11 తేది ఆత్మకూరు రాజకీయ మహాసభకు విచ్చేయవలసిందిగా ఆహ్వానించియున్నారు. ఆత్మకూరువస్తే, బహుశా 12 తేది నెల్లూరు నుండే హైదరాబాదు పోవచ్చు.)

ధాన్యం ధరలు

మొలగొలుకులకు ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠ అమ్మకం ధర రూ. 13-46 న. పై. లుగా మిల్లర్లకు వచ్చిన ఉత్తరాలవల్ల తెలుస్తున్నది. దీనిప్రకారం పుట్టి 306 రూపాయలవుతుంది. ఇందులో ప్రభుత్వం తెల్పిన గోతాల ఖరీదు, పన్నులు షుమారు 23-8-0 లు పోతే, వ్యాపారస్తుడు రైతువద్ద పుట్టి 280 కంటె ఎక్కువ కొనలేడు. ఈ ధర రైతుకు ఎంతో నిరుత్సాహాన్ని కల్గిస్తుంది.

నెల్లూరు బజారు

ఈ అయోమయస్థితిలో ధాన్యం కొనుగోలు తగ్గిపోయింది. ధరలు స్థిరంగాలేవు. ఈ వారంలో వున్నధరలు:—

పాత మొలగొలుకులు	పుట్టి 1.కి		400- 0-0
కొత్తవి	రూ 290 నుండి రూ 305 ల వరకు		
క్రొత్త జి. బి. 24	,,		320- 0-0
పాత విత్తులు	69 శేర్ల బస్తా		52- 6-0
కొత్త విత్తులు	,,		40- 8-0

—కొరవ 8 వ పేజీలో

ఆత్మకూరు తాలూకా రాజకీయ మహాసభ

ఆత్మకూరు తా॥ కాంగ్రెసు రాజకీయ మహాసభ 11-2-59 తేది ఆత్మకూరులో జరుగును. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు సభను ప్రారంభిస్తురు. శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు అధ్యక్షత వహింతురు. ఇరిగేషన్ మంత్రి శ్రీ కె. వి. నరసింగరావు గారు వుపన్యాసకులుగా ఆహ్వానింపబడివున్నారు.

ఆరోజు మ. 2 గంటలకు ప్రతినిధుల సభ, రాత్రి 8 గంటలకు బహిరంగసభ జరుగును. తెలాదిగా ప్రజలువచ్చి పాల్గొనవలసిందిగా ప్రార్థన. —గంగవరపు తిరుపతి నాయుడు, తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు.

గవర్నరు పర్యటన

(6 వ పేజీకొరవ)

నీటి సంపద విధానమును- సంగం నెల్లూరు ఆనకట్ట-కనిగిరి రిజర్వాయరు-నీటిసరఫరా పథకము లను వివరించారు; కనిగిరి రిజర్వాయర్ క్రింద 94 వేల ఎకరాలకు నీరు సరఫరా చేయబడుతున్నదనీ, రిజర్వాయరును అభివృద్ధిచేస్తే దీని ఆయకట్టును యింకామాటికి 40 వంతు ఎక్కువ చేయవచ్చుననీ; యిదే రిజర్వాయరునుండి కావలి కాల్వక్రింద మరో 39 వేల ఎకరాలకు నీరందించవచ్చునని యెక్సిక్యూటివ్ ఇంజనీరు చెప్పారు.

రైతుల సమావేశం

శ్రీ మేనకూరు బలరామరెడ్డి, పద్మేశ్వర పంచాయితీ అధ్యక్షురాలు శ్రీ ఒక్వేరు విమలాదేవి గారలు గవర్నరు దంపతులను పుష్పమాలాలంకృతులంజేసిన తర్వాత, గవర్నరు అక్కడ చేరిన రైతు ప్రముఖులతో ఇష్టాగోష్ఠి సంప్రదించారు. ఇప్పటికే కనిగిరి రిజర్వాయర్‌లో 1500 వేల ఘనపుటడుగుల బురద చేరుకొనిపోయి వుదని, యీ బురదను తీసి వేసేందుకు వీలు లేదు కాబట్టి, సోమశిల రిజర్వాయరు, కావలి-కనుపూరు కాల్వల తక్షణ నిర్మాణం తప్ప వేరు మార్గాంతరం లేదని రైతులు గవర్నరుకు విన్నవించుకున్నారు.

తర్వాత గవర్నరు రైతులనుద్దేశించి మాట్లాడుతూ, సోమశిల వగైరా పథకాలకు సంబంధించి,యీ మండలీయుల ఆసక్తిని దృఢతరఅభిప్రాయమును ప్రభుత్వానికి తప్పక తెలియజేస్తానని హామీ యిచ్చారు.

శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డిగారు వందన సమర్పణం చేశారు.

బుచ్చి వ్యవసాయ పరిశోధన

తర్వాత గవర్నరు దంపతులు బుచ్చిరెడ్డిపాళెం వ్యవసాయ పరిశోధన కేంద్రమును సందర్శించి, అక్కడ వ్యవసాయ కార్యక్రమాలను-వరికోత యంత్రాలతో ధాన్యం నురిపిడి, జపాను పద్ధతి వరినాటు, వంగనాటు, క్రత్తివిత్తనాల చల్లకం, పాల్టాన్ మరనాగలితో దున్నుట, రొంపిదుక్కిదున్నుట, ఆకు ఎరువు తయారుచేయుట, వగైరా ప్రదర్శనాలను శ్రద్ధతో తిలకించారు. గవర్నరు చేపలు కూడాపట్టారు. వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ వి. రామారావు, శాస్త్రీయ సహాయోద్యోగి శ్రీ కె. యస్. రాధాకృష్ణ గారలు ఇక్కడ జరుగుతున్న ప్రదర్శనాలను, పరిశోధనలను గురించి గవర్నరుకు వివరించారు.

శ్రీ రామానాయుడుగారు

గత 18 మాసాలుగా పక్షవాతంతో పడకలోవుంటున్న శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడుగారి ఆరోగ్యం ఇటీవల క్షీణిస్తూ, నిన్న నేడు ఆందోళనకరంగా పరిణమించింది. క్రమంగా స్పృహతప్పిపోతున్నది; మాట రావడము లేదు.

బహుమతుల ప్రదానోత్సవసభ

ఆ సందర్భంలో 1957-58 సంవత్సరంలో వరిధాన్యంపంటల పోటీల బహుమతుల ప్రదానోత్సవసభ జరిగింది. శ్రీ దొడ్ల లక్ష్మీనరసారెడ్డిగారు గవర్నరుకు పుష్పమాల వేశారు. వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ గారు గవర్నరు గారికి స్వాగతమిస్తూ, నెల్లూరు జిల్లాలో అధికాహారోత్పత్తి పోటీలలో 2045 మంది రైతులు పాల్గొన్నారని, అందులో కోవూరు రైతు శ్రీ ఓడూరు దశరథరామరెడ్డి ఎకరాకు 8082 పౌన్లు (4 పుట్లకు పైగా) వరిధాన్యం పండింపగలిగారని చెప్పారు.

గవర్నరుగారు శ్రీ ఓడూరు దశరథరామరెడ్డికి, ప్రభుత్వబహుమతిగా, రూ. 200/-ల రొక్కము, ఒక బంగారు పతకమును బహూకరించి, వారిని అభినందించారు.

ఈ గ్రామవాసులైన డాక్టర్ బి. గోపాలరెడ్డిగారు, తన ప్రజాసేవ, త్యాగంద్వారా గొప్ప దేశభక్తులని రుజువుపరుచుకొన్నారనీ, వారు దేశానికి చేసినసేవ జగత్ప్రసిద్ధమనీ, వారు మధురస్వభావులనీ, గోపాలరెడ్డి మనకందరకీ ఆదర్శప్రాయులనీ, వారి ననుసరించి ప్రజాసేవ చేయవలసినదిగా కూడ రైతుల కుద్బోధించారు.

పోలీసుపిల్లల వ్యాయామప్రదర్శనం

రెండవ రోజు 5 తేది ఉ. 9 గం.కు వి. ఆర్. కాలేజి మైదానంలో పోలీసుపిల్లలు వివిధ వ్యాయామ ప్రదర్శనములు గావించి, గవర్నరు దంపతుల అభినందనలందుకున్నారు.

మునిసిపల్ కార్యాలయంలో

తర్వాత గవర్నరు నెల్లూరు మునిసిపల్ కార్యాలయంచేరగానే, ఛేర్మన్ శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి స్వాగతమిచ్చారు. మునిసిపల్ కౌన్సిల్ సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ, మునిసిపాలిటీలవంటి ప్రజాసంస్థల నిర్వహణ, అధికార వికేంద్రీకరణ దృష్ట్యా, ఎక్కువ ప్రాధాన్యత వహిస్తున్నదనీ, సచివాలయాల కంటె స్థానికసంస్థలే ముఖ్యమనీ; యివి స్థానికంగా ప్రజల అవసరాలు తీర్చవలెననీ, వీటి నిర్వహణమీదనే ప్రజాస్వామ్య సంస్థల విజయం ఆధారపడివుంటుందన్నారు గవర్నరు.

ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు మునిసిపాలిటీ, పరిశుభ్రమైన, అభ్యుదయకరమైన, విజ్ఞులతోకూడిన పెద్దపురపాలక సంఘముగా, ఛేర్మన్ శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి కార్యదక్షత మూలన, పేర్గాంచిందనిచెప్పి, గవర్నర్ ప్రశంస లందజేశారు.

మునిసిపాలిటీకి సంబంధించిన వివిధ విషయాలపై చర్చజరిగింది. ఆ చర్చల వివరాలు, గవర్నరు దంపతుల మిగతా కార్యక్రమం మరువారం. —రూ. వి.

టెండరు నోటీసు

* * * *

కోవూరు తా॥ కాకయ కాగొల్లు గ్రామంలో క్రింద వివరించిన పనులకు 12-2-59 తేది మధ్యాహ్నం 3 గంటల లోపల సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు:	ఎస్టిమేటు మొత్తం:	డిపాజిటు చేయవలసినది:
(1) కాకయ కాగొల్లు గ్రామములోనుండి హరిజనవాడకు రోడ్డు వేయుట.	రూ. 500/- లు.	రూ. 25/- లు.
(2) కాకయ కాగొల్లు నుండి జన్నవాడ బ్రాంచి రోడ్డులో కలియు రోడ్డుకి పేరు.	రూ. 500/- లు.	రూ. 25/- లు.

మిగత వివరములు:- మా ఆఫీసులో కనుగొనవచ్చును.

—రావుసాహెబ్ బక్కా పట్టాభిరామరెడ్డి, ప్రెసిడెంటు.

దేవాలయం పనికి టెండరు నోటీసు

నెల్లూరు తాలూకా తోటపల్లిగూడూరులో వేంచేసి యుండు శ్రీ ఘటికేశ్వరస్వామి వారి దేవస్థానం తాలూకు:-

(1) రిపేర్ల పనికి ఎస్టిమేటు రూ. 1730/-. శాంక్షను అయిన మొత్తం పూర్తి పనికిగాను రూ. 1500/- లు.

(2) విమానముపైన బొమ్మల పనికి యెస్టిమేటు మొత్తము రూ. 2100/- లు. శాంక్షనుఅయిన మొత్తం రూ. 1800/- లు.

టెండరు డిపాజిట్టు యెస్టిమెట్ల మొత్తము నకు 100-కి రూ. 5-0-0 లు చొప్పున కట్టి 17-2-59 తేది సాయంత్రం 4 గంటలవరకు టెండర్లు పెట్టవచ్చును. ఆరోజు సాయంత్రం తీర్మానించబడును. పనులవివరము ఎస్టిమేట్లు దేవస్థానము ఆఫీసులో చూచుకోవచ్చును.

—వంగల్లు కోదండరామిరెడ్డి, ఘటికేశ్వరస్వామి దేవస్థానం, ధర్మకర్త.

పెండ్లిండ్లకోసమే ****

**** ప్రత్యేకాహ్వానం

బెనారస్ సిల్కు చీరెలు-

నైలాన్ యంబ్రాయిడ్ చీరెలు-

ఫుల్‌వాయిల్ చికినావర్కు చీరెలు-

వెల్వెట్ - జార్జెట్ - సిల్కు-

అన్నిటిలోను యేది యెత్తినా క్రొత్త డిజైనే

దయచేసి - విచ్చేసి - చూడండి.

*** లక్ష్మీ స్టోర్సు ***

చిన్నబజారు — నెల్లూరు

నెల్లూరు ముచ్చట్లు

(7వ పేజీ తరువాయి)

రిపబ్లిక్ దినోత్సవం

పతాకవందనంతో, పోలీసు విన్యాసాలతో, అన్నదానాలతో, వినోద కార్యక్రమాలతో పదవ రిపబ్లిక్ దినోత్సవం నెల్లూరులో వైభవంగా జరిగింది.

కలెక్టరు శ్రీనివాస్‌చారి వుదయం దగ్గా మిట్ట పోలీస్ మైదానంలో పతాకవందనం చేశారు. తర్వాత సాయుధ పోలీస్, జాతీయ కేడట్ దళం, బాలభటులు, గర్ల్ గైడ్స్, పోలీస్‌వారి పిల్లలు యిచ్చిన వందనాలను స్వీకరించారు. ఈసందర్భంలో కలెక్టరు గారు ఉపన్యసిస్తూ నెల్లూరు రైతాంగానికొక శుభవార్త వినిపించారు. ఈసంవత్సరం కనిగిరి, పర్వేపల్లి, నెల్లూరు రిజర్వాయర్ల క్రింద దాదాపు పాతిక వేల ఎకరాలకు రెండవపంట అనుమతించబడిందని చెప్పారు. గతముప్పయి సంవత్సరాలలో యీచెరువులక్రింద యింత విస్తీర్ణం అనుమతింపబడలేదన్నారు. పాడుపువ్వుణం విషయంలోగూడా జిల్లాగర్వకారణమైన స్థితిలో వున్నదన్నారు. తర్వాత ప్రణాళికాభివృద్ధిని సూచిస్తూ అలంకరింపబడిన శకటాలతో నగరోత్సవం జరిగింది.

మధ్యాహ్నం తాలూకాఫీసులో 1500 మందికి అన్నదానం జరిగింది.

సాయంకాలం కలెక్టరుగారు తన నివాసంలో 150 మంది పౌరముఖ్యులకు తేనీటి విందునిచ్చారు. కస్తూరిదేవిపాఠశాల విద్యార్థినులు, కుమారి లక్ష్మి, లలిత సంగీతాన్ని మధురంగా వినిపించారు.

రాత్రి టౌనుహాలులో వినోద కార్యక్రమాలు జయప్రదంగా నిర్వహించబడినవి.

ఈ సంవత్సరం రిపబ్లిక్ వుత్సవాల ప్రత్యేకత స్థానికంగా వివిధ రంగాలలోని ప్రముఖులు కలెక్టరుచే బహూకరింపబడడం. రక్తదాత ఎస్. వి. నరసింహారావుగారు మొదలు; వుత్తమ వర్ధమాన నటిగా శ్రీనివాస్‌చారిగారి కుమార్తె చిరంజీవి మీనాకుమారి వరకు—20 మంది బహుమతులను స్వీకరించారు.

◆ ◆ ◆

వాల్కాంజిబారి కార్యాలయంలో ఇండియన్ బ్యాంకి ఏజంటు శ్రీ ఆల్వార్ జాతీయ జండాను, వాల్కాంజిబారి పతాకమును ఆవిష్కరించిరి. శ్రీ పి. పుల్లయ్యగారు ఉపన్యసించారు. 25 తేది పిల్లలు పెద్దలు, పురితంగా వచ్చిన నజీరియా బస్సులో నరసింహాల కొండకు ప్రయాణించి, దేవుని దర్శించి, పైడా సుబ్బరామయ్యగారి విందును సేవించి, సంతోషంగా కాలం గడపివచ్చిరి.

ప్లానింగ్‌కమిటీ సమావేశం

జిల్లా ప్లానింగుకమిటీ సమావేశం గత 22 తేది కలెక్టరు అధ్యక్షతన జరిగింది. ద్వితీయ ప్రణాళిక క్రింద జరిగినకృషి సమీక్షించబడింది. జాతీయ పాడుపువ్వుణ ప్రాశస్త్యం వివరించబడింది. జిల్లాలో యిప్పటికి 46 లక్షల రూపాయలు వసూలైనట్లు కలెక్టరు శ్రీ శ్రీనివాస్‌చారిగారు వెల్లడించారు.

ఉదయగిరి శాసనసభ్యుడు శ్రీ మాలా సాహెబుగారు, శింగంపల్లి, బోడబండ గ్రామాలలో క్రొత్తగా చెరువులు నిర్మించాలి; బొమ్మవరం చెరువుకు శేతముక్కేరునుండి వస్తుమావాలు త్రవ్వించమని సూచించిరి.

జిల్లా భారతసేవక్ సమాజ్ కన్వీనరు శ్రీ గానపాటి మహానందగారు, జమీన్ దారు శ్రీంపనరగి జన్నవిభాల వసుకబడిన పాఠశాలలనాకాలో అభివృద్ధి విస్తరణప్లానుకు ప్రారంభించమని కోరగా, సానుభూతితో పరిశీలిస్తామని కలెక్టరుగారు చెప్పారు. కందుకూరు, ఆత్మకూరు శాసనసభ్యులు శ్రీయుతులు దివి కొండయ్యచౌదరి, అనం సంజీవరెడ్డిగారలు జిల్లాలో ఎక్కువ ప్లానులు ప్రారంభించడం అవసరమని, ఎక్కువ ప్లానులు సిఫారసు చేయాలని, పీటిని ప్రారంభించుటలో ఒక సాధారణ సూత్రంవుండడం బాగుంటుందని అభిప్రాయం వెలిబుచ్చారు.

ప్రస్తుతం ఓటిగావున్న వెంకటగిరి ప్లానును రెండుకేసి, అత్తివరం కేంద్రంగా క్రొత్తప్లానును ప్రారంభించాలని తీర్మానించబడింది.

పిల్లలసంఖ్య తగినంతలేక నిర్వహణ భారంగావున్న సైదాపురం, చెన్నూరు, వింజమూరు, తాళ్ళూరు, పొలకమూరు, కలిచేడు హైస్కూళ్లు వచ్చే సంవత్సరంనుండి మిడిల్ స్కూళ్లుగా మార్చబడునని వచ్చిన ప్రతిపాదనను వందిపాడు శాసనసభ్యుడు శ్రీ కాళంవెంకటరెడ్డి, మహానందగారలు వ్యతిరేకించి, అభివృద్ధిచెందని ప్రాంతాలలోని స్కూళ్ళకు కొంత ప్రత్యేకతచూపి, హాస్టలు సౌకర్యాలు కల్గిస్తే పిల్లలసంఖ్య పెరుగుతుందని, స్కూళ్లఅభివృద్ధి వుంటుందని చెప్పారు.

అలగానిపాడు హరిజనులకు, యానాదులకు ప్రభుత్వగ్రాంటుతో యిండ్లు కట్టించమని శ్రీ వలమోలు గోపాలకృష్ణయ్యపెట్టిన తీర్మానం ఆమోదించబడింది.

వర్ధమాన సమాజం నిధి

పేద స్థితిలోవున్న నెల్లూరు వర్ధమాన సమాజానికి తగిననిధిని చేకూర్చి, పూర్వపు ప్రాభవానికి తెచ్చుటకు కృషిజరుగుతుండడం సంతోషించదగిన విషయం. ఆ మధ్య పాటకచ్చేరీద్వారా దాదాపు 6 వేల రూపాయలు సేకరించబడియున్నవి. ఈ శాశ్వత నిధి సేకరణ సంకల్పాన్నికూర్చి, శ్రీ పి. వి. రమణారెడ్డి ప్రభృత సమాజ నిర్వాహకులు శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారితో ప్రస్తావించడం, ఈకృషికి తాను పూర్తిగా సహకరించగలనని చెప్పడమేగాకుండా, శ్రీ రామరెడ్డిగారు స్వయంగా విరాళాల సేకరణకు పూనుకోవడం, సాహిత్య విషయాలలో వారికున్న ఆసక్తికి, సంస్థల శాశ్వతీకరణపట్ల వారికున్నపట్టుదలకు నిదర్శనం. గత వారంలో యీ నిధికి రూ 1714 లు వాగ్దానాలు జరిగినవి. సహాయపడిన దాతలు: శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి రూ 500; శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి రూ 500, నెల్లూరు ఫైనాన్సు కార్పొరేషన్ రూ 250; శ్రీయుతులు కేబాల దశరథరామరెడ్డి, సి. శ్రీనివాసులునాయుడు, దొడ్ల శ్రీనివాసులురెడ్డి, మోపూరు రామరెడ్డి గారలు తలా రూ 116 లు వాగ్దానంచేశారు. ఈ కృషి యింకా కొనసాగుతున్నది.

విరాళాలిచ్చిన దాతలకు, విరాళాల సేకరణలో స్వయంగా పాల్గొని అత్యంతంగా సహకరించడమేగాకుండ; సమాజానికి 360 గ్రంథములు; స్వర్గీయ బెజవాడ చంద్రశేఖర రెడ్డి, తిక్కవరపు సుదర్శనమ్మగార్ల పేరట ఒక పెద్ద బీరువాను బహూకరించినందుకు శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారికి, కార్యదర్శి కృతజ్ఞత వెల్లడిస్తున్నారు.

25 దొంగతనాలుజేసిన ముఠా అరెస్టు!

ఇటీవల నవాబుపేట, స్టోన్‌హౌస్‌పేటలలో ఆడుకునే పిల్లలకు బిస్కట్లు, గాలిపటాల ఆశచూపి నగనట్రా వలుచుకొనిపోవడం; సినిమాహాళ్ళవద్ద స్త్రీలమెడలలో నగలు కత్తిరించడం; సైకిళ్లు తస్కరించడం లాంటి దొంగతనాలు ఎక్కువైవుండినవి. ఈ సందర్భంలో సంతపేట ప్రసాద్ గారి పోలీస్ 17 మందిని అరెస్టుచేసినట్లు; 25 దొంగతనాల ఆచూకీ తీసినట్లు; 7 వేల రూపాయల విలువగల బంగారు, సొమ్ములు, చేతిగడియారాలు, సైకిళ్లు పట్టుబడినట్లు తెలుస్తున్నది. 12 సంవత్సరాల వయస్సుగల పాతనేరస్థుడొకడు, నెల్లూరులో ఆరితేరిన కరాడిపాకెం వగైరా పాతనేరస్థులను కలుపుకొని ఒక గ్యాంగుగా తయారై యీ దొంగతనాలు ప్రారంభించారని; ఈ గ్యాంగును వెనుకనుండి వేదాయపాళెం రైల్వేవుద్యోగి ఒకరు నడిపిస్తూవున్నాడని, యిప్పటికి 25 దొంగతనాలు బయటపడినట్లు తెలుస్తున్నది. ఇప్పటికి అరెస్టు చేయబడిన 17 మందిలో రైల్వేవుద్యోగి డి. వెంకటాచలంగూడా వున్నాడు.

ఈ దొంగలముఠా వ్యవహారాన్ని బయటతీయడంలో ప్రసాద్ ను, యస్. వి. సాంబశివరావుగూడా సహాయపడ్డాడట.

జిల్లా పంచాయితీసంఘం

జిల్లా పంచాయితీ అధ్యక్షుల సంఘ కార్యవర్గ సమావేశం 11–2–59 తేది ఉ. 11 గంటలకు ఆత్మకూరు పంచాయితీ కార్యాలయంలో జరుగునని, సభ్యులు తప్పకవిచ్చేయవలెనని, అధ్యక్షులు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు కోరుతున్నారు.

వరిగొండ స్త్రీ హత్య

డిసెంబరు 25 తేది వరిగొండకు బత్తుల వెంకటేశం ఆ వేళతను ఒక స్త్రీతో వచ్చి ఆ గ్రామంలో ఒకరిపంచలో వుంటుండేవాడని, 27 తేది రాత్రి ఏమిజరిగిందో ఏమో వుదయంలేచి చూచుసరికి ఆస్త్రీ రక్తం కక్కుతూ స్పృహలేని స్థితిలో వుండినదని; వెంకటేశంమాత్రం పరారయి చిక్కగించాడని; ఆస్త్రీ పెద్దాసుపత్రిలో చేర్చబడి జనవరి 12 తేది మరణించిందని తెలుస్తున్నది. చేర్చింది మొదలు స్పృహలో లేనందున ఆమెవద్ద మరణవాఙ్మూలం తీసుకొనేఅవకాశంగూడా లేకుండాపోయిందట. ఆమెశవాన్ని పరీక్షించే గదిలో వేయగా, అన్నికవాలతోపాటు అదీ తీసుకపోయి పూడ్చివేయబడిందని, తర్వాత పోలీస్ బయటకుతీయించి శవపరీక్ష చేయించిందని తెలుస్తున్నది. ఆమె తలపగిలివున్నట్లు శవపరీక్షలో తేలిందట. వెంకటేశం కొరకు పోలీస్ గాలిస్తున్నది.

వెంకటేశం హరిజనుడని తెలియక ఆస్త్రీ అతనితో వచ్చిందని, తెలిసినతర్వాత ఇచ్చట తగాదాపడ్డారని, ఆ ఘర్షణ పర్యవసానంగా యీ హత్య జరిగివుంటుందని ఒక వదంతి. ఆస్త్రీపై వెంకటేశంకు అచ్చటనే ద్వేషముండి మంచితనంగా ఇచ్చటకు తీసుకొనివచ్చి అంతమొందించి వుంటాడని అనుమానింపబడుతున్నది. ఏమైనా వెంకటేశం దొరకనిదే యదార్థం బయటపడదు. ఇతనిది చినగంజాముట.

హిందీ ప్రేమీమండలి

నెల్లూరు హిందీ ప్రేమీమండలి తృతీయ వార్షికోత్సవం, గతనెల 25 తేదిన, జయప్రదంగా జరిగింది. దక్షిణభారత హిందీప్రచార సభ ఆర్గనైజరు శ్రీ చంద్రభట్ల అప్పన్నశాస్త్రి గారు అధ్యక్షతవహించారు. నెల్లూరుజిల్లా విద్యాశాఖాధికారి పర్సనల్ అసిస్టెంటు శ్రీ వై. వెంకటసుబ్బయ్యగారు, హిందీ ప్రేమీమండలి కృషిని, జాతీయభాషగా హిందీ వర్ధిల్లవలసిన ఆవశ్యకతను గురించి ముచ్చటించారు. మండలిసభ్యులు, ఆ సందర్భంలో సాంస్కృతిక ప్రదర్శనాలు గావించారు.

కందుకూరులో స్టేట్‌బ్యాంకు

దర్శి, పొదిలి, కందుకూరు, కనిగిరి—తాలూకాల మెట్ట, వెనుకబడిన తాలూకాల రవిన్యూ డివిజనకు కేంద్రస్థానంగా వున్న కందుకూరులో స్టేట్ బ్యాంకు బ్రాంచి ఒకటి గతనెల 27 తేది ఏర్పాటు చేయబడడం సంతోషించదగిన విషయం. నెల్లూరు గాక, జిల్లాలో ప్రారంభించబడిన స్టేట్ బ్యాంకు బ్రాంచీలలో యిది రెండవది. ఇంతకుపూర్వం కావలిలో ఒక బ్రాంచి ఏర్పాటు చేయబడింది. త్వరలో గూడూరులోకూడ ఒకబ్రాంచి ఏర్పాటుచేయబడగలదని తెలుస్తున్నది. గుంటూరు, కృష్ణ, గోదావరిజిల్లాలతో పోల్చినప్పుడు మన జిల్లాలోని తాలూకా కేంద్రాలలో బ్యాంకింగు వసతులు చాలతక్కువ. ఆ కొరతను స్టేట్ బ్యాంకు తీర్చుతున్నందుకు వారిని ఎంతయు అభినందిస్తున్నాము. ప్రైవేటు బ్యాంకులుగూడ తమ బ్రాంచీలను, జిల్లాలో కనీసం వ్యాపారకేంద్రాలలోనైనా, ప్రారంభించడం అవసరమని సూచిస్తున్నాము.

కందుకూరు స్టేట్ బ్యాంకు బ్రాంచికి కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారిగారు ప్రారంభోత్సవం చేశారు. ఆ బ్రాంచికి ఏజెంటుగాబోతున్న శ్రీ ఏ. బి. మోహనరావుగారు పదస్యులకు స్వాగతమిస్తూ, యీ బ్యాంకును జయప్రదమొనర్చ వలసినదిగా, ప్రజలను కోరారు.

> ## రాష్ట్ర అస్పృశ్యతా నివారణ మహాసభ
>
> ### 9 తేది నెల్లూరులో—కానూగాంధీ ప్రారంభింతురు
>
> ఆంధ్రరాష్ట్ర ద్వితీయ అస్పృశ్యతా నివారణ మహాసభలు 9, 10 తేదులలో నెల్లూరు పురమందిరమున జరుగును. 9తేది ఉ. 9గంటలకు మహాసభకు, గాంధిజీ మనుమడు శ్రీ కానూగాంధిగారు ప్రారంభోత్సవం గావింతురు. శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారు అధ్యక్షత వహింతురు. శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి గారు పతాకావిష్కరణ గావింతురు. మహాసభల సందర్భములో ఘంటసాల పాటకచ్చేరి; హరిజన కవులకు సన్మానంజరుగును. ఆహ్వానసంఘాధ్యక్షుడు, హరిజనబంధు శ్రీ వినుగు పట్టయ్యగారు అందరిని ఆహ్వానిస్తున్నారు.

రైల్వేజనరల్ మేనేజరు

దక్షిణ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ ఏ. సి. ముఖర్జీ, తదితర అధికార బృందం గత20 తేది నెల్లూరుస్టేషన్‌ను తనిఖీ చేశారు. స్టేషన్‌కు మునిసిపాలిటీవారు మంచినీటి సరఫరా తీసుకోవలసినట్లు వుత్తరువుచేశారు. శ్రీ సుబ్బారావుగారి ప్రయాణీకుల సంఘం, స్టేషనులో సామాన్లగదిని యేర్పరచాలని; 3-వ తరగతి ప్రయాణీకుల విశ్రాంతి హాలులోను, యితరచోట్ల ఫ్లేట్‌ఫారమ్ షెల్టర్లు నిర్మించాలని; విద్యుచ్ఛక్తితో పనిచేసే గడియారాన్ని స్టేషనులో అమర్చాలని నివేదికద్వారా కోరారు.

లైబ్రరీ అథారిటీ

జిల్లా లైబ్రరీ అథారిటీ సమావేశం ఇటీవల నెల్లూరులో శ్రీ పి. వి. సుబ్బారెడ్డిగారి అధ్యక్షతన జరిగి, నెల్లూరుటవునులో సంతపేట - రంగనాయకుల పేటలకు అందుబాటుగా ఒకచోట; అల్లూరు, నాయుడుపేట గ్రామాలలో బ్రాంచిలైబ్రరీలు నెలకొల్పుటకు తీర్మానించినట.

—

చిత్రజగత్

అభిప్రాయం

అప్పుజేసి పప్పుకూడు

ఎదుట మనిషికి బాధకలిగకుండా, అతని లోని చెడ్డతనాన్ని వ్యంగ్యరూపంలో చమత్కారపు మాటలతో త్రుంచివేయవచ్చు. హాస్యం కేవలం పరిహాసానికేగాదు, సమస్యా పరిష్కారానికికూడా ఎంతో ఉపయోగపడుతుంది. ఇదే నిరూపణయింది 'అప్పుజేసి పప్పుకూడు' లో. పెద్దవారు ప్రాతకాలపు పద్ధతులతో, మూర్ఖత్వంతో స్వార్థపూరితులై తమ బిడ్డల క్షేమాభివృద్ధిని చెడుదారులంత్రొక్కి ఎలా కుంటుపరుస్తారో, అది సమాజశ్రేయస్సుకు ఎంతవరకు భంగకరమో, ఆ కుత్సితాన్ని తెలుసుకొని యువకులు వారి కెలాంటిబాధ కల్గించకుండా సక్రమమైన మార్గంలో నడచుకొనేట్లుచేసి కార్యసాఫల్యానికి, నవసమాజస్థాపితానికి యెలా నాందీగీతం పాడాలో చక్కగా చిత్రీకరించబడింది యీచిత్రంలో.

చిత్రమంతా హాస్యమయం. ఆ హాస్యం కొంత అపహాస్యంగాకూడా దొర్లింది. నటబృందం ఎక్కువేటంవల్ల. ప్రతి పాత్రకు తగినంతస్థాయి లభించక పోవడంవల్ల, చిత్రం వినోదంగా నడచినా 'అతి' ఎక్కువ మోతాదులో బడ్డది. చిత్రంలో ప్రధాన పాత్ర రామదాసు గానటించిన సి. యస్. ఆర్. గారిది. అప్పుజేసి పప్పుకూడు తినే పెద్దమనిషి యీయనే. ఇతనొక్కడు చేస్తున్న అక్రమాలను ఖండించడానికే తెలుగు చిత్రసీమలోని నటబృందం అంతా మనకు యీ చిత్రంలో పరిచయం కాబడ్డది. మంది ఎక్కువైతే మజ్జిగ పల్చనయిన విధంగా చిత్రంలో నటబృందం ఎక్కువైన దానివల్ల ఎవరికీ చిత్రంలో విశిష్టస్థానం లేకుండా పోయింది—ఒక ప్రధాన పాత్రధారి సి. యస్. ఆర్. కు తప్ప.

సి. యస్. ఆర్. రామదాసుగా చక్కగా నటించాడు. భోంకుల రాజా, సర్వశుక్షస్వాములవారు, రాజాలుగా రామారావు నిండుగావున్నాడు. జగ్గయ్య ఫారిన్ రిటర్న్డ్ అయినా హైందవ సాంప్రదాయాలను మరువని యువకుడుగా స్వతంత్రాభిలాషిగా చక్కటి ప్రదర్శననిచ్చాడు. జమున, సావిత్రి, గిరిజ, రమణారెడ్డి బృందమంతా బాగానే నటించింది.

మొత్తానికి చిత్రంలోహాస్యం మోతాదును మించివున్నా మంచి ప్రదర్శకులయిన దాని వల్ల సమయస్ఫూర్తిగానే నడచింది.

రాజేశ్వరరావు సంగీతంలో చక్కటి బాణీలను ప్రవేశపెట్టాడు. రాజా, రఘు, మంజరిపాడిన త్రిగళగీతం మిస్సమ్మలోని "బృందావనమది" మెట్టే అయినా విన సొంపుగావుంది.

టెక్నికల్ గా చిత్రం పెద్దస్థాయిలో లేకున్నా, నిర్దుష్టతకు లోటులేదు.

ప్రసాద్ దర్శకత్వంలో మంచిచిత్రాన్ని చూచామనే ప్రేక్షకులు తలుస్తారు. వ్యంగ్యరూపంలో యువకులచే నవసమాజ స్థాపనకు నాందీగీతం పాడించిన నాగిరెడ్డి, చక్రపాణి గారలు యింకా చక్కటి సమస్యాపూరిత చిత్రాలను తీస్తారని ఆశిస్తున్నాను.

—పద్మనాభరావు.

లఘు విమర్శలు

(12వ పేజీ తరువాత)

అంతా మోపి, నాయకత్వాన్నుండి అతనిని తొలగించి, యీనాడు సంఘ నిర్మాణాలకు వ్యతిరేకంగా ఉద్యోగుల ఆందోళనలో ముందునిలబడి నాయకత్వం వహిస్తున్నదంటే, ఆపార్టీ నీతిమాలినతనానికి, నిలకడలేని విధానాలకూ, అవకాశవాద రాజకీయాలకు అద్దంపడుతున్నది.

కమ్యూనిస్టుపార్టీ యీ విషయంలో అనుసరించిన విధానంవల్ల తేలే అంశాలివి—

(1) కేరళ సంఘ నిర్మాణములు కమ్యూనిస్టు పార్టీకి ఆమోదయోగ్యాలే—

(2) కాని రాష్ట్ర వ్యాపితంగా వుద్యోగు లందరూ వాటిని వ్యతిరేకిస్తున్నారుకాబట్టి, వాటి నామోదించినందువల్ల తాము వారి సానుభూతిని కోల్పోతున్నారుగాబట్టి, యింతకు ముందు తమనైఖరి ఎట్లువున్నా, ఇప్పుడుమాత్రం వారితో చేతులు కలుపవలెను.

(3) పార్టీకొరకు ఎంత పెద్దనాయకుణ్ణయినా పదభ్రష్టుణ్ణి చేయడమనే కమ్యూనిస్టు విధానంలో ఎలాంటి మార్పులేదు.

(4) కమ్యూనిస్టుకు ముఖ్యం ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు, అశాంతేగాని, నిర్మాణాత్మక ప్రజోపయోగ కార్యక్రమం కాదనేది స్పష్టమైంది.

సుందరయ్యగారి రాజీనామా—కాదు, తొలగింపు - కమ్యూనిస్టుపార్టీ అవకాశవాద, స్వార్థ రాజకీయాలను నగ్నంగా బయట పెడుతుంది.

సోమశిల ఆశలేదు

దాదాపు 30 కోట్ల ఖర్చుతో శ్రీశైలం విద్యుత్పథకాన్ని పరిశీలన చేయించి, నిర్మించుటకు ఆంధ్రప్రభుత్వం పూనుకోబోతున్నది. ఇతర రాష్ట్రాలతో సంబంధంలేని ప్రత్యేక విద్యుదుత్పాదన కేంద్రం ఆంధ్రకు అవసరమని, నాగార్జునసాగర్ ప్రాజెక్టు శీఘ్రగతి నిర్మాణానికికూడా యిది ముఖ్యమని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ సందర్భములో వారిలా అన్నారు—

"యికముందు పంచవర్ష ప్రణాళికలో ఆంధ్రకు యింకా యిరిగేషన్ ప్రాజెక్టులను కోరడం కష్టంకాగలదు."

అంటే దీనిఅర్థం యితర మండలాల విషయం ఎట్లువున్నా, నెల్లూరుజిల్లాకు సంబంధించినంతవరకు సోమశిల ప్రాజెక్టుగాని, కావలి - కనుపూరు కాల్వలుగాని మూడవ పంచవర్ష ప్రణాళికలోగూడా (సంజీవరెడ్డిగారి మాటల ప్రకారం అయితే తర్వాత ప్రణాళికలలో గూడా ఆశలేదు.) ఆశించడానికి వీలులేదని విస్పష్టంగా చెప్పడమన్నమాట.

ఇది కేవలం అన్యాయం. కరువు కాటకాలతో చితికిపోతున్న నెల్లూరుజిల్లా మెట్టప్రాంతీయులు సోమశిల, కావలి—కనుపూరు కాలువలు ద్వితీయప్రణాళికలో చేర్చబడనందుకే ఎంతో ఆశాభంగంపొందారు. కనీసం మూడవ ప్రణాళికలోనైనా తప్పక చేర్చబడగలదని ఎదురుచూస్తున్నారు. ఈసమయంలో సంజీవరెడ్డిగారి యీ ప్రకటన వారిని ఆందోళన పరచగలదు.

సంజీవరెడ్డిగారి హయాంలో అటు రాయలసీమ జిల్లాలు తప్ప మరే ప్రాంతం అభివృద్ధిచెందే అవకాశమున్నట్లు లేదు. ప్రాజెక్టుల నిర్మాణానికి కోట్లు ఖర్చు పెట్టడమేగాకుండా, ఆనీటిని రైతులచే వుపయోగపెట్టించుటకుకూడా శ్రమపడవలసి వస్తున్న రాయలసీమకోసంమాత్రం సంజీవరెడ్డి ప్రభుత్వం కేంద్రంతో ఎంతైనా పోరాడుతుంది. అభివృద్ధిపన్ను రూపంలో నిర్మాణ వ్యయాన్ని కొంత భరిస్తామని ముందుకువస్తూ, ప్రాజెక్టు పూర్తి అయ్యేకాలముందే వుపయోగానికొచ్చే సోమశిల, కావలి—కనుపూరుల విషయంలోమాత్రం కేంద్రాన్ని కోరడానికి లేదని నీతులు చెబుతుంది!

సంజీవరెడ్డిగారి పాలనలో సోమశిల, కావలి - కనుపూరు కాల్వల ఆశ లేదని దృఢపరచుకోవలసిందేనా? నెల్లూరు మండల రైతాంగం తృతీయ ప్రణాళికలోనైనా చేర్పించుకొనుటకు యిప్పటినుండే తగినంత ఆందోళన, సమైక్యకృషి చేయడం అవసరం.

భూసమస్య: రంగాగారి కోరిక

భూసమస్యకు సంబంధించి నాగపూరు కాంగ్రెస్ తీర్మానాలను- నెహ్రూగారితో ముందు పదవులు భద్రపరచుకొనుటకు కలలూపినా- చెక్కుమంది కాంగ్రెస్ వాదులు సమర్థించలేకున్నారు. పదవుల ఆశవదలుకొని, తాను నమ్మిన సత్యాన్ని నిర్భయంగా ప్రకటించ గలిగిన ధైర్యం మనప్రజాసేవకులలో, నాయకులలో లేకుండా పోవడం, మన ప్రజాస్వామ్యానికి రానున్న ముప్పేమోనని భావించుకోవలసివస్తున్నది. కాంగ్రెస్‌లో మరీ యిది ముఖ్యమైంది. అంతకుముందే ప్రధాని నెహ్రూ చిన్న విమర్శనుగాని, అభిప్రాయ భేదాన్ని గాని సహించే స్థితిలోలేరు. ఈ పరిస్థితులు ఎటుపైన దారితీస్తాయో తెలియదు.

నాగపూరు తీర్మానాలపైనా యీ కారణంతోనే ఎవ్వరూ బహిరంగంగా వ్యతిరేకించడంలేదు. ధైర్యంగల కాంగ్రెస్ నాయకులలో ఒక్క రంగాగారు మాత్రమే తీవ్రమైన విమర్శను పూనుకున్నట్లుంది. పంజాబురాష్ట్ర రైతు మహాసభ అధ్యక్షస్థానం నుండి వారు వెలిబుచ్చిన అభిప్రాయాలు అందరిని ఆకర్షించినవి; ఆలోచనా తరులను జేసినవి. రాజగోపాలాచారి, మున్షి, కరియప్ప లాంటి పెద్దలు ఎంతోమంది వ్యతిరేకిస్తున్నారు. కాని వీటికి చెవియొగ్గే సూచనలు కనపించవు.


రంగాగారు యీ విషయంలో తన అభిప్రాయాలను బహిరంగంగా వెలిబుచ్చే స్వేచ్ఛను కోరుతున్నారు. ఇలా స్వేచ్ఛను కోరడం ఎంతవరకు అభిలషణీయమనే విషయం అటుంచి, పార్టీలో వ్యతిరేకతనే సహించలేని నెహ్రూ, యీ బహిరంగ విమర్శను అనుమతిస్తాడా? అది జరిగేపని కాదేమో! ఈ విధంగానే మరెందరో కాంగ్రెస్‌వాదులు భావిస్తుండవచ్చు. తమ అభిప్రాయాలను చంపుకొని పార్టీనంటి పెట్టుకొని వుండడమా? లేక బయటకు వచ్చి స్వేచ్ఛ పొందడమా? అనేది తేల్చుకుందని కలవరపెడుతున్న సమస్యగావున్నది.

నెహ్రూ యిలాంటివారిని నూరింతలేసు కొనే బదులు, వారితోగూడా చర్చలు జరిపి, అందరికి ఆమోదయోగ్యమైన, అందరి సానుభూతి సహకారాలను పొందగల విధానాన్ని నిర్ణయించడం, నేటి పరిస్థితిలో అవసరం గదా!

హైదరాబాదు లేఖ

(మొదటి పేజీ తరువాత)

తను సంబంధాన్ని వదులుకొనంటే ఆశ, విశ్వాసం ప్రదేశ కాంగ్రెసు నాయకులలో గోచరిస్తున్నది. నిజానికి చాలామందిని చీల కుండవచ్చునని పేరు అంటున్నారు. ఈ ఆశ యెంతవరకు ఫలిస్తుందో ఈ నెలలో ప్రారంభం కానున్న రాష్ట్ర శాసనసభబడ్జెటు సమావేశ సందర్భంలో కాని స్పష్టపడదు. ఈ మధ్యకాలంలో అనుమానంగా వున్న శాసన సభ్యులపైన ఇరుపక్షాలనుండి ఒత్తిడి తీవ్రంగా వుంటుంది. ఈ పాటికే స్థానిక పత్రికలలో కొందరు శాసనసభ్యుల ప్రకటన లివ్వడం ప్రారంభమైంది. (2.2.59)



'అప్పుజేసి పప్పుకూడు' లో రంగారావు, రేలంగి, సావిత్రి.

★ ఇదీ లోకవృత్తం ★

(3 వ పేజీ తరువాయి)

కనీసం ఆ బృందం లో కానికి చెప్పుకునే పిలుగూ డా కల్పించబడలేదుగదా! ఇదే మ న్యాయం ?

(7) సోవియట్ న్యాయశాస్త్రాలకి ఒలి కిం వంకరలు పదునుపెట్టగలవని ప్రకటిత మా యెగదా. మరి విన్నటి పరిధానికి లేదు తిన్న తాను ప్రవర్తించుకోగల అవకాశం లభ్యంగాక పోతే, ఆ వంకరలన్నీ అట్లే వున్నట్లా, పవ రించబడినట్లా? సి. ఐ. డి. వారికొత్త జనానికి చాలవరకు తగ్గిందనీ, ఎవడేమి రిపోర్టు చేస్తా డనే భీతి తొలగిందనీ, జైళ్ల నుండి అనేకమంది రాజకీయబాధితులను విడిపించేరారని అంటు న్నారు. అయితే సామాన్యజనం నోచు కున్నంత సౌలభ్యానికైనా పార్టీలోని ప్రము ఖులు నోచుకోలేరా?

(8) నైనామీద క్రుశ్చేవ్ కోపంగావున్నా డని వదంతి. కొంతవరకు ఈసంగతి ఇదివరకే చర్చించాము. రష్యానుమించి, రష్యాప్రముఖు లను లొంగదీయగల శక్తి నైనావారికి లభ్య మైతే అది రష్యనులకు సహించరాని విషయం. గుడ్లగూబ పిల్లల నెక్కిరిస్తుందా?(9) పాస్టర్ నాక్ విషయంలో కేవలం అవివేకంతో, మహామా ద్యంతో క్రుశ్చేవ్ ప్రభృతులు ప్రవర్తించారు. శత్రువర్గానికి ఒక మంచి ఆయుధం చేతికి చిక్కింది. పాపం, నిర్దోషియైన పాస్టర్ నాక్ ఆరోగ్యయావస్థలో పడినాడు! ఎంత నియంతృత్వం పాలకవర్గంలో యింకా రష్యాలో మిగిలివుందో పాస్టర్ నాక్ ఉదంతం చూపింది. హంగరీవల్ల కూడా యింత దెబ్బ క్రుశ్చేవ్ హయాంమీద పడలేదు.

క్రుశ్చేవ్ విధిగా తేల్చవలసింది ఒకటే: క్రూరత్వం, దుష్టత్వం, గిట్టనివారిపై నీలాప నిందలు వేయడం, సదసద్వివేక చతురతతో నిర్భయంగా తక్కువారి బ్రతుకును దుర్భరం చేయడం-ఇవన్నీ ఎవరు రాజ్యానికి వచ్చినా కమ్యూనిజంలో వుండవలసిందేనా?

గోముల్కాను, టిటోను, స్వేచ్ఛగా పోనిస్తే వారేమైనా క్రూరత్వంలేని కమ్యూ నిజం నమూనాను లోకానికి ప్రదర్శించుకోవాలా? కాని ఒకరిని లొంగదీసుకొనే, మరొకరిని కాలదన్నే-ఇదే క్రుశ్చేవ్ హయాం లోకపు తం గావడమెట్లా? కమ్యూనిజంలో మంచి తనం, ఔదార్యభావం, ప్రజాస్వామిక నడ వడి వచ్చేదెన్నటికి?

క్రుశ్చేవ్ హయాంలో రష్యకా కమ్యూ నిస్టుపార్టీ నైతికస్థాయి పెరిగిందా, తరిగిందా? ఇకమీద ఏమవుతుందని? రష్యాప్రజ లకు తిండి-బట్టా - యిల్లూగాక, వారి మాన సానికి సంబంధించిన విషయాలలో ఏమైనా మార్పురాగలదా? క్రుశ్చేవ్ చేసింది తప్పు అని చెప్పి, పకారణంగా నిరూపించగల అవ కాశం పార్టీలోనివారికిగానీ, పార్టీననుసరించే యితరులకుగాని వున్నదా?

రష్యాలో అంతా ఎదురుచూచేది యిందు కోసంగాని ప్రపంచ శాంతి సమాశీవనం వగై రాలు కావు. ఎందుకంటే అవి ఎట్లాయినా తప్పవు. దల్లెస్ గానీ, క్రుశ్చేవ్ గానీ తప్పటడు గులు వేసినా, నిమిషంలో అమెరికా, రష్యా ప్రజల ఆర్తనాదం దిక్కులు పిక్కటిల్లే తరి స్థితి సంభవించు కాగలదు. ఇది హైడ్రోజన్ బాంబు పుణ్యం, స్పుత్నిక్ పుణ్యం, దూర ప్రయాణీక యంత్రాల పుణ్యం. సర్వనాశన హేతువులైన వస్తువుల పుణ్యం.

అందువలన 21వ కాంగ్రెస్ మాస్కోనుండి ప్రపంచ కమ్యూనిస్టుద్యమానికి పంపే సందేశ మేమిటిది? ఇదీ ప్రశ్న. నాగరిక జీవనానికీ కమ్యూనిజానికీ ఎంతసామీప్యం, ఎంత టి దూరం? ఇదీ సవాల్.

⋄ ⋄ ⋄

'బెర్లిన్ యుద్ధం'లో చివరి అధ్యాయం ఏమిటిది?

రష్యన్లు సామ, దాన, భేదోపాయాలన్నీ వుపయోగించి, దండోపాయం యొక్క అపాయ కరమని యెంచి తిరిగి సామోపాయానికే వచ్చారు. రావడంలో బహాదూరుడుగా వచ్చారు. దీనికి కారణం ఒకటున్నది. ఇప్పటి రష్యా నియంత ప్రయోగం — ఉపసంహారం రెండూ తెలిసినవాడు. ఆకస్మికంగా దూకెంచ గలడు, అట్లే ఆకస్మికంగా మరలించగలడు. అందువలననే బెర్లిన్ మీద 'యుద్ధం' ప్రక టించినట్లే గర్జన జరిగింది; అంతలో మికో యాన్ శాంతిదూతగా నేరుగా అమెరికాకే ప్రయాణమై వచ్చినాడు.

అమెరికా ప్రజలు శాంతిప్రియులని స్వయంగా మికోయాన్ గ్రహించాడట. కాని ఎంతటి శాంతిప్రియులైనా అమెరికన్ ప్రభుత్వం యుద్ధానికిదిగితే అంతా ఏకమై అందులోకి దూకేదరు. అమెరికా ప్రభుత్వం తక్షణమే యుద్ధానికి దిగకుండా అమెరికా ప్రజల శాంతిప్రియత్వం చేయగలదుగాని, ఒకసారి అమెరికన్ ప్రభుత్వం నిర్ణయం చేసు కుని, గత్యంతరం లేదని ప్రజలకు విన్నవిస్తే, ప్రజలెవ్వరు కాదనరు.

అమెరికా ప్రజలకేమైన గొప్పపనులు పారిశ్రామికంగా చేశారు; రష్యన్లు వాటిలో అందుకోవలసియున్నది — అని మికోయాన్ భావించాడు. అంతే గాదు. 'మీది ప్రభుత్వ స్వామ్యవిధానం, మాది వ్యక్తిస్వామ్య విధా నం, అది ప్రభుత్వపు కాపిటలిజం, ఇది వ్యక్తి గత కాపిటలిజం' అని అమెరికన్ ప్రభుత్వ నేతలు మికోయాన్ తో చెప్పిపంపినారు.

మికోయాన్ దానిని ఒప్పడు. ప్రభుత్వపు కాపిటలిజం—సోషలిజం—కమ్యూనిజం మొద లైన పదజాలముల అర్థమేమిటో, వాటికి పర స్పరంగల భేదాలేమిటో సూక్ష్మంగా పరిశీ లించే శాస్త్రజ్ఞులకే తెలియవలెను. మనరైల్వే తపాలా వ్యవహారాలు నడిచేవిధానం ప్రభు త్వపు కాపిటలిజమా, సోషలిజమా, కమ్యూ నిజమా? అన్ని 'యిజము'లలోనూ రైల్వేలు నడిచేది దేవిధంగా, అమెరికాలో వ్యక్తిగత కాపిటలిజంద్వారా రైల్వేలు నడుస్తున్నవి.

ప్రభుత్వపు కాపిటలిజం—సోషలిజం పర స్పరం సమీపంగా వుంటవి. వీటికి ఏకపక్ష నియంతృత్వం కల్పితే కమ్యూనిజం అవుతుంది. ఈ యిజముల వల్లనే లోకకల్యాణం చేకూర గలదనే వారసంఖ్య ప్రపంచంలో అత్యధిక మవుతూవున్నా, వ్యక్తిగత కాపిటలిజం ద్వారానే స్వేచ్ఛ, సౌఖ్యం జనానికి లభించ గలవనే వారి బలంకుబడి గమనించదగినది. కమ్యూనిజం ప్రదర్శించిన క్రూరత్వం వలన, భావుకుల నేరులు తమ మానసాలను మరల్చు కుని స్వేచ్ఛకైనకు దిరిగి వ్యక్తిగత కాపిట లిజమును సరిదిద్దుకుని సౌఖ్యం పొందడానికి వీలున్నదనే అభిప్రాయానికి వచ్చినారు.

ఇదంతా సూరక్కై—ప్రజాస్వామ్యాన్ని నిత్య సోషలిజం అత్యుత్తమమైనది—అని వాదించేవారి సంఖ్యకూడా కాస్త పెరిగింది.

కాని, పరిశీలకునికి యిందులో ఏతత్వమూ పరిపూర్ణమైనదిగా కన్పించడంలేదు. ఇదిసత్యం.

ఈ యథార్థాన్ని గమనించి అమెరికా, రష్యాలు నడుచుకుంటే, ప్రస్తుతం వారేయిజ మును అవలంబిస్తున్నప్పటికీ బాధలేదు. కాని తమ, తమ యిజముతే అంతిమ విజయాన్ని సాధించగలవనే నమ్మకం ఉభయపక్షాలకూ వున్నది. దానిని బహిరంగంగా ప్రకటిస్తూ, తమ ప్రజలమధ్య మైత్రిని పెంపుచేయడానికి వీరు ప్రయత్నించుకోవలెను! ఈ నాటకం, జగన్నాటకం ఎన్నాళ్లు సాగుతుంది?

ఎన్నాళ్లో సాగదని ఉభయులకు క్రమేపీ తెలుస్తున్నది. పాశ్చాత్యరాజ్యాలు కలిసి బలంకుకుంటున్నవి. బెర్లిన్, జర్మనీ సమస్యల విషయమై ఏవిధంగా రష్యన్లతో రాజీకి రావ లెనని తీవ్రంగా ఆలోచిస్తున్నారు.

'బెర్లిన్ యుద్ధం'లో చివరి అధ్యాయం వీరి ఆలోచనపై ఆధారపడి వున్నది.

⋄ ⋄ ⋄

సైన్సు కాంగ్రెస్ లో (ఢిల్లీసభలో) కొన్ని సుభాషితములు వెల్వడినవి. అందులో ముఖ్య మైనది ప్రధాని పలికినది. 'ధర్మం' మరువ కండి అన్నాడాయన. విజ్ఞానం ఎంత ప్రశంస నీయమైనా, ధర్మరహితమైనపుడు అది భస్మా సుర వరమే కావచ్చును. అనగా, ధర్మార్థ కామమోక్షముల అవలంబిన సరియైన నడవడి అనే ఆర్యోక్తిని ఆయన లోకానికి వెల్ల డించెను.

ఢిల్లీ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ శ్రీ వి. కె. ఆర్. వి. రావ్ విజ్ఞానాన్ని ప్రజల భాషలో విరివిగా వదజల్లమన్నారు. ఇది గమనించదగినది. ఇంగ్లీషు వచ్చినవారికే గాక దేశభాషలు తెలిసినవారికీ సైన్సు అర్థంకావ లెను. నవ్వుడిగితే, వంపుడ్రెం, నమ్ము అన [illegible]

⋄ ⋄ ⋄

[illegible]

ఒకసారి ఆయన గిరిప్రవచనము Ten Commandments (Sermon on the Mount) ఫిల్ము తీసెను. దానిని ఒక వూరిలో ప్రదర్శించినపుడు చర్చి ఖాళీయై పోయెను. సినిమాహాల్ నిండా జనం పోగైరి.

ఇంకొక కీర్తిశేషుడు చంద్రావర్కార్. ఆయన పారిశ్రామికనేత, దేశాభిమాని, మితవాది, హితవాది, బొంబాయి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ గావుండెను. నిర్భయంగా తన అభిప్రాయాలను దేశహితంకోసం ప్రకటించగల మానవుడొకడు అస్తమించాడు.

జనవాణి

(5-వ పేజీ తరువాయి)

లేకపోవడం విచారకరం. చిన్నబజారులో కాపారకాల అంగళ్లమధ్య, కొన్ని గజాల స్థల ము లోపలనే, హోల్ సేల్, చిల్లర కూరగా యల వ్యాపారములు జరుగుతున్నవి. అక్కడ మంచితూర్పున ఒక యిరుకుసందులో, యిరు ప్రక్కల చిన్నచిన్న కూరగాయల అంగళ్ళు, ఒకప్రక్క మురుకాల్వ వున్నవి. ఒక గోతమో లేక ఒక గుడ్డపేలికో పరచి, కూరగాయలు అమ్ముతున్నారు. ఆసందులో నడుచుటకు ఒక చదరపు గజం సందుకూడ వుండదు. ఆరోడ్డ త్రోవలో కూరగాయల కొనుగోలుదార్లు, సైకిళ్ళు, పశువులు నడక సాగిస్తాయి. స్త్రీలు పురుషులు ఒకరినొకరు త్రోసుకొని వెళ్ళ వలసివుంటుంది. ఈఘోరమైన, బాధాకర మైన, అసహ్యకరమైన దృశ్యము ప్రతిదినం మధ్యాహ్నం 11 లేక 12 గంటలవరకు కాన వచ్చును.

ఈమార్కెటువల్ల మునిసిపాలిటీకి ఏటా సుమారు 7 వేల రూపాయలు ఆదాయం వస్తోంటున్నది.

ఈ పరిస్థితిని గమనించి, ప్రజల క్షేమం దృష్ట్యా కేరాపోటం చిక్కని కూరగాయల మార్కెటును మా మునిసిపాలిటీ ఏర్పాటు చేయుటకు చర్య తీసుకుంటుందా?

నెల్లూరు —ఒక పాఠకుడు.

⋄ ⋄ ⋄

కలికివాయి బిట్రగుంటవద్ద రైల్వేస్టేషన్ ఏర్పరచాలి

కలికివాయి బిట్రగుంట, కందుకూరు తాలూకాలో, 166/11-13 మైలులో వున్నది. నందనవనం, జరుగుమల్లి, వావిలేటి పాడు, చింతలపాలెం, రాయవరపుపాలెం, మోపవారిదిన్నె, కేశవరపుపాలెం, పాకల వగైరా గ్రామాలకు కేంద్రంలోగూడ వుంది. పాకలలో సాల్టుఫ్యాక్టరీ వుంది; ఉప్పు తయా రగుచున్నది. పాకేటి పోరంబోకు దాని లంకలు తదితర భూములందు సాగయ్యే జాకి చెట్లు, కలికివాయి బిట్రగుంటకు సమీపంలో వున్నవి. సింగరాయకొండ టంగుటూరు స్టేష నులమధ్య 6 మైళ్ల దూరంలోగల వరిధాన్యం పండే నందనవనం వగైరా గ్రామాలకుగూడ యిది కూడలి. ధాన్యం, వుప్పు, వంటచెరుకు ఎగుమతిచేయుటకు, యీ గ్రామంద్వారానే, అటు టంగుటూరుకుగాని, యిటు సింగరాయ కొండ రైల్వేస్టేషన్లకు వెళ్లవలసివుంది. సరైన బస్సుసౌకర్యం లేనందున ఈ గ్రామాలనుండి బాలబాలికలు యితరచోట్లకు విద్యాభ్యాసం కోసం అతికష్టంమీద వెళ్లుచున్నారు. వారు అప్పుడప్పుడు బస్సుప్రమాదాలకుగూడ గురి యగుచున్నారు. వీటన్నింటిదృష్ట్యా 166/12-13 మైలులో కలికివాయి బిట్రగుంటవద్ద రైల్వేస్టేషన్ ఏర్పాటు చేయవలసిందిగా రైల్వే శాఖవారిని కోరుచున్నాము.

కలికివాయి బిట్రగుంట | సి. నరసింగరావు బి.ఏ.బి.ఎల్ కార్యదర్శి, రైల్వేప్రయాణీకుల సంఘం.



పశువ్యాధులు: చికిత్స

శీతాకాలంలో దూడల వ్యాధులు

—శ్రీ యేజెళ్ల రామకృష్ణ

శీతాకాలంలో దూడలకు పాలు ఎక్కువ త్రాగడం ఎక్కువ పరిమాణంగా త్రాగించక .. కే అజీర్తి, పాలదొమ్మ, మలబద్ధకము, ఏలిక పాములు పడుట జరుగును. కావున జాగ్రత్తగానుండాలి. చిక్కని పశువుల పాలను ఎక్కువగ త్రాగిన దూడలుమాత్రము విరేచనాలకు, మలబద్ధకమునకు గురిఅవుతాయి. కావున, జాగ్రత్తగ తగినన్ని కుడిపించుచు, ప్రొద్దున సాయంకాలమున పాలుకుడిచిన తరువాత మనఇంటిలో కత్తిని చిన్న ఏకుగా తయారుచేసి తగినంత ఆముదంలో ముంచి దూడల అంగటిలో చేసిన మిర్రింగును. అపుడు మామూలు మలబద్ధ[illegible] చన మగును.

దూడలు ఎక్కువపాలుత్రాగి జీర్ణంగాక మలబద్ధకంతో బాధపడుతూ గడ్డలు గడ్డలుగా మలకోశంలో పేరుకొని ఎంతముక్కినను మలం పడక బాధపడుచున్నపుడు మన రైతులు గోంగూర, గానుగపాతు పెడతారు. ఇది చాలతప్పు. మలబద్ధకంలో బాధపడుచున్న దూడలకు మాత్రము మనఇండ్లలోగాని, మన కొట్లలోగాని, గ్రామ వైద్యశాలలోగాని ఉండే ఎనిమాడబ్బాను తీసుకొని రెండుశేర్ల గోరువెచ్చని నీటిలో సబ్బు తేలికగ కలిపి ఎనిమా చేసిన ప్రేగు శుభ్రమై మలమంతా పోయి దూడకు హాయిగా ఉండును. ఈ శాస్త్ర భాగ్యానికి పట్టణ పశువైద్యశాలలకు తీసుకొనిపోతారు.

ఎనిమా చేయుట

ఈ కాలంలోకూడ కొన్ని గ్రామాలలో పశువులకు ముడ్డిలోనికి నీళ్లు ఎక్కించాలి. శీతాకాలంలో దూడలకు పాలు ఎక్కువగాగాని, తక్కువగాగాని, మట్టితినుటవలనగాని, మలము గడ్డకట్టి మలంలోని విషం ప్రేగుల లోనికిఎక్కి, సంధివాతంకల్గి దూడచనిపోవును. కావున దూడను రక్షించుటకు గోరువెచ్చని నీటిలో కొద్దిగ మెత్తని సబ్బురుద్ది, శేరున్నర నీటివరకు ఎనిమాలో డబ్బాచివర ట్యూబులో ముడ్డిలోనికి ఎక్కించాలి. లోపల మురికిఅంతా పోవువరకు ఎక్కించవలయును. ఎనిమాచేసిన తరువాత దూడకు ఇంగువ 4 తులాలు, అల్లపు రసం ఉగ్గిన్నెడు, కోలెడు వేడినీరు కలిపి ఇవ్వాలి.

★★ పల్లెలు ★★

(5-వ పేజీ తరువాయి)

సింగిరి. తాసిల్దారు సూర్యనారాయణమూర్తి; బి.డి.ఓ. రంగయ్య పతీమణి సత్యవతమ్మ గారలు బహుమతులు పంచారు.

* * *

గుండెమడకల స్కూలు

ఈ స్కూలు వ్యవహారం "స్వయంరాజా స్వయంమంత్రి"గా వున్నది. చదువుపూజ్యం. గ్రామస్తులు ఎన్నో అర్జీలుపంపారు. ఆదేమై పవో తెలియదు. జిల్లా విద్యాశాఖాధికారి గారు ఒక్కసారి ఆకస్మాత్తుగా స్కూలును తనిఖీచేస్తే పరిస్థితులు వారికే అర్థంకాగలవు.

—జి. వెంకటాద్రినాయుడు.

* * *

నాయుడుపేట పంచాయితీ

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గ్రామకక్షలలో జోక్యం కల్గించుకుంటున్నాడని, పంచాయతీ సభ్యులలో కలతలు పెంచుతున్నాడని, పరి పాలనలో అసమర్థుడని వగైరావగైరా ఆరో పణలతో డిసెంబరు 30 తేది పంచాయతీబోర్డు ఒక తీర్మానం చేసి, స్థానిక సంస్థల రాష్ట్రాధి కారికి పంపింది. ఇప్పటికైనా అంతమాత్రం తీర్మానించినందుకు పంచాయతీ సభ్యులు అభి నందనీయులు.

—వి. కృష్ణయ్య.

* * *

చీమకుర్తిలో పాఠశాలభవనం: మస్తాన్‌రెడ్డి ఔదార్యం

ఒంగోలు తాలూకా చీమకుర్తిలో ప్రాథ మిక పాఠశాలకు దివంగతులైన తవతండ్రి వెంకట సుబ్బారెడ్డిగారి పేరుతో, సూర్నభవ [illegible] కట్టించు యిచ్చుటకు, [illegible] మస్తాన్‌రెడ్డి [illegible] చేయడం ముదావహమైన విషయం. గ్రామాభి వృద్ధిలో, ప్రజాసేవలో నిరంతరం నిమ గ్నులై యుంటుండిన దేశభక్తుడు వెంకట సుబ్బారెడ్డిగారి పేర యిలాంటి శాశ్వత ధర్మ కార్యాలు జరగడం ఎంతో ఒప్పియున్నది. మస్తాన్‌రెడ్డిగారికి మా అభివందనలు.

గోగినేనివారిపాళెం కలరా

హరిజనవాడనుండి గ్రామంలోనికి వ్యాపించి యిద్దరు చనిపోయారు. కలరావల్ల యిప్పటికి మొత్తం 13 మంది మరణించారు. కాని హెల్తుయిన్‌స్పెక్టర్ కలరావల్ల 7 మంది మాత్రం పోయారంటుంది. తన బాధ్యత తగ్గిం చుకోవడానికి! పై అధికార్లు యీ వ్యాధి యింకా వ్యాపించకుండా చర్యగైకొన గోరు తాము.

—పింగళి వెంకటసుబ్బయ్య.

* * *

రిపబ్లిక్ దినోత్సవాలు

లేబూరు:— హానిబర్ బేసిక్ పాఠ శాలలో జరిగింది. సమావేశానికి పంచాయితీ అధ్యక్షులు శ్రీ అల్లూరు గోవిందరెడ్డిగారు అధ్యక్షత వహించారు. హెడ్మాస్టరు శ్రీ పి. శేషయ్యగారు వుపన్యాసానంతరం గ్రామంలో వుత్సవం జరిగింది. పిల్లలకు మిఠాయి, ఫలహా రములు పంచబడినవి.

నెల్లటూరు:— పంచాయతీ పాఠశాలలో శ్రీమతి చేశెట్టి వనజాక్షమ్మగారి అధ్యక్షతన వైభవంగా జరుపబడింది. అధ్యక్షులు స్వాతం త్ర్యపోరాటాన్ని వివరించి, సత్యం శాంతి అహింసా మార్గములను అనుసరించవలసిన అవసరాన్నిగూర్చి వుద్ఘాటించారు.

ధారంవారిపాళెం:— పంచాయతీ బోర్డు ఆధ్వర్యాన జరిగింది. సభకు శ్రీ మందాల వెంకటరెడ్డిగారు అధ్యక్షత వహించారు. పాలం వెంకటసుబ్బారెడ్డి, బాలకవి పి. వి. సుబ్బారెడ్డిగారలు వుపన్యసించారు.

లింగసముద్రం:— బాలభజంత్రీలతో బ్రహ్మాండంగా జరిగింది. వుత్సవం నడచింది. జిల్లాకాంగ్రెస్ సభ్యులు శ్రీ ఏ. వి. స్వామి నాయుడుగారు అధ్యక్షత వహించారు. హెడ్మాస్టరు శ్రీ జి. శంకరయ్య బి. ఏ., బి. ఇడి. గారు వుపన్యసించారు.

వరిగుంటపాడు:— ప్రాథమిక, మాధ్య మిక పాఠశాలల వుపాధ్యాయులు, విద్యార్థులు వుత్సాహంగా జరిపిరి. వుదయం వుత్సవము, పతాకావిష్కరణ; సాయంకాలం డాక్టర్ శ్రీ వి. యస్. చారిగారి అధ్యక్షతన సభ జరిగినది. పి. అంజనాద్రిగారు వుపన్యసించారు.

* * *

కొడవలూరు పంచాయితీ

అధ్యక్షుడు షేక్ మహబూబ్ సాహెబు పంచాయితీ ధనాన్ని దుర్వినియోగం చేశా డని, చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్నాడని, సభ్యులు పలుసార్లు ఫిర్యాదులు చేయగా, యిప్పటికి ప్రభుత్వం కదలి కొంతచర్య బుచ్చు కున్నది. పంచాయితీ ద్రవ్యాన్ని ట్రెజరీనుండి గాని, సేవింగ్సు బ్యాంకునుండిగాని యీ అధ్యక్షునికి యివ్వవద్దని జిల్లా పంచాయితీ ఆఫీసరు 12-1-59 తేది గల వుత్తరువులో తెలియజేసినట్లు తెలుస్తున్నది. ఇప్పటికైనా చర్యగైకొన్నందుకు అభినందిస్తూ, అధ్యక్షుని పదవినుండి తొలగించి, జరిగిన లోపాలపై అవసర చర్యబుచ్చుకుందురుగాక యని కోరు తున్నాను.

—ఇస్కాల సిద్ధయ్య.

రామాయణం

(2-వ పేజీ తరువాయి)

సంతుష్టుడై చిఱునగవుతో, "రాఘవా! [illegible] [illegible] చూచుచున్నా[illegible] ఆనాడు నీవు అరణ్యములకేగుచుండ నేను కడుజాలి చెందితిని. నేడు [illegible] తువగము గావించి బంధుమిత్రాదుల[illegible] పరమానంద భరితమైనది. నా[illegible] ని అరణ్యవాస వృత్తాంతమునంతయు [illegible] యున్నాడను. నేను నీకు వరమొసంగెదను. గైకొనుము. నేడు నా పూజలుగైకొని రేపు అయోధ్యకు పోగలవు", అని ఆ పెన రాముడు దారేయు భరద్వాజ[illegible] మునాడు మునీంద్రునిగని "స్వామీ[illegible] వరమొసంగెదనంటిరి. ఈ అయోధ్యా మార్గ మెల్ల సకాలములలో ఫలించి ఫలములు, తేనె లొసంగునుగాక", అని అడుగగా మునీం ద్రుడు దక్షిణని అనతమునుపే అయోధ్యా ప్రాంతమంతయు ఫలపుష్పములతో విరా జిల్లుచు సమృద్ధియయ్యెను. వానరులు సంత సముతో ఆ చెట్లనెక్కి ఫలములదినుచు హాయిగ గడిపిరి. (సశేషము)

పంచాంగం

నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

గృహనిర్మాణ ముహూర్తము[illegible]

ఫిబ్రవరి 9, 12 తేదీలు ఉదయం కుంభ లగ్నము గృహారంభమునకు మంచి ముహూర్త ములు.

మహోదయము

ఫిబ్రవరి 7 తేదీ మహోదయపుణ్యకాలం.

ఫిబ్రవరి తిథులు

7 శని	● అమావాస్య	రా 12-31 గం.వ.	
8 ఆది	మాఘశుద్ధ పాడ్యమి	రా 12-35 గం.వ.	
9 సోమ	విదియ	రా 1-9 గం.వ.	
10 మంగళ	తదియ	రా 2-9 గం.వ.	
11 బుధ	చవితి	రా 3-33 గం.వ.	
12 గురు	పంచమి	తె 5-14 గం.వ.	
13 శుక్ర	షష్ఠి	పూర్తి.	

సునంద స్పెషల్
అంబరు వత్తులను
ఎల్లప్పుడు వా[illegible]వాడి
నిజమైన ఆనందమును పొంది
మమ్ము అభినందించండి
అన్నిచోట్ల దొరుకును.
సునంద అగర్‌బత్తీ ఫ్యాక్టరీ
1820, అక్బర్‌రోడ్డు - [illegible]

కుష్ఠు బొల్లి
సర్వ మేహ పొడలకు
గ్యారంటీ చికిత్స
రెడ్డి&కో
శ్రీ కృష్ణాశ్రమం - (స్థాపితం 1920)
హెడ్ ఆఫీసు: గోపాలపురం తూర్పుగోదావరిజిల్లా.
బ్రాంచి: కాపువీధి, నెల్లూరు

[illegible] సౌందర్యాన్నీ
రెంటినీ ఇవ్వగలరు

గుండాల
వెంకటసుబ్బారెడ్డి అండ్ సన్సు
నగల వర్తకులు
చిన్నబజారు—[illegible]



పసిరికలు -
- కామెర్లు
భయపడపనిలేదు
*
డాక్టరు వి. రామయ్యంగారు,
రంగనాయకుల పేట — నెల్లూరు

తేలుమందు
15 [illegible]
తేలుమందు [illegible]

లఘు విమర్శలు::

● సుందరయ్య రాజీనామా

వేతనాలసంఘ నిర్ణయాలకు అధిక్షేపణ తెల్పలేదని రాజీనామాపేరుతో శాసన సభ పార్టి నాయకత్వంనుండి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య తొలగింపబడ్డాడు. శాసనసభ కమ్యూనిస్టుపార్టి కార్యవర్గం ఆమోదించగా: కమ్యూనిస్టు సభ్యులందరూ చేతులెత్తగ; 'విశాలాంధ్ర' హర్షించగాలేనిది, సుందరయ్య ఆమోదించటం తప్పువచ్చిందా? పార్టీస్వార్థంకొరకు కమ్యూనిస్టులు ఎంతటి నాయకుల్నయినా దెబ్బతీయను జంకరుగదా!

● సోమశిల ఆశలేదు

శ్రీశైలం జలవిద్యుత్ పథకాన్ని ప్రతిపాదిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, యిక పంచవర్ష ప్రణాళికలో ఆంధ్రకు ఇరిగేషన్ ప్రాజెక్టు లను కోరే అవకాశంలేదని ప్రకటించారు. అంటే, యితర జిల్లాల సంగతెట్లున్నా, నెల్లూరుకు సంబంధించి సోమశిల ప్రాజెక్టుగాని, కావలి - కనుపూరు కాల్వల ఆశలేదన్నమాట. సంజీవరెడ్డిగారి హయాంలో యివి దుస్సాధ్యం!

● అభిప్రాయ స్వేచ్ఛ: నెహ్రూ

ఘాసమస్యకు సంబంధించి నాగపూరు తీర్మానాలపై స్వేచ్ఛగా అభిప్రాయం వెలిబుచ్చే అవకాశాన్ని కోరుతున్నారు ఆచార్య రంగా. పెక్కుమంది కాంగ్రెస్ వాదులు యీ విధంగానే భావిస్తుండవచ్చు. కాని పార్టీలో విమర్శనే సహించలేని నెహ్రూ, బహిరంగ విమర్శకు అనుమతిస్తారా?

సుందరయ్య రాజీనామా

ఆర్థికమంత్రి బ్రహ్మానందరెడ్డిగారి 'వేతన సంఘ నిర్ణయాలు; ప్రభుత్వోద్యోగులను సంతృప్తి పరచలేకపోయినా, కమ్యూనిస్టు పార్టీలో మాత్రం సంక్షోభాన్ని తెచ్చిపెట్టి నట్లున్నది.

శాసనసభ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వానికి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు రాజీనామా యిచ్చినట్లు ఒక ఢిల్లీవార్త తెల్పుతున్నది. ఇదివరకు సుందరయ్యగారిని గౌరవంగా నాయకత్వంనుండి కేంద్రకమిటీవారు వూడ బెరికినమేగాని; తనంతటతాను సుందరయ్య రాజీనామా యివ్వడంగాదు.

ఈ పదవినుండి సుందరయ్యగారు వూడబెరకబడుటకు కారణం—వేతనసంఘ నిర్ణయాలను అధిక్షేపించకుండా పూర్తిగా సమర్థించారనేదే!

వేతనసంఘ సమావేశాలు ఒక్కరోజు జరిగినవిగావు. ఏ సంవత్సరంపాటో ఎన్నోసమావేశాలు జరిగి, చివరన ఏకగ్రీవంగా సిఫారసులు రూపొందించబడినవి. ఏ సమావేశాల సారాంశం అప్పటికప్పుడు సుందరయ్యగారు తన పార్టీ కార్యవర్గానికి నివేదించి వారి సలహాలు తీసుకొని వుండరా? కనీసం చివరన నిర్ణయాలు జరిగేటప్పుడైనా తన ఆమోదానికి తనపార్టీ అంగీకారంపొంది వుండరా? అట్లా పొందకుంటే శాసనసభ మీటింగులో కమ్యూనిస్టు సభ్యులందరూ ఎట్లా చేతులెత్తారు? అంతేగాదు—శాసనసభ కమ్యూనిస్టుపార్టీ ఆ సిఫారసులను ఆమోదిస్తూ ఎట్లా తీర్మానించింది? ఇదిగూడాగాదు, పార్టీ అధికార దినపత్రిక 'విశాలాంధ్ర' 25-12-58 తేదీ 'సంపాదకీయం' శీర్షికక్రింద వ్రాసిన సంపాదకీయంలో ఏ అభిప్రాయం వెలిబుచ్చిందో చూడండి—

"ఆంధ్రప్రదేశ్ వేతనాలసంఘం ప్రభుత్వోద్యోగుల జీతాలను [illegible] రూ 4 [illegible] పెంచడానికి సిఫారసు [illegible], అసిఫార్సులను యీసంవత్సరం [illegible] ఒకటవ తేదీనుండి అమలు జరిపేలా ప్రభుత్వం ఆమోదించడం హర్ష[illegible]

ణీయం.

"నూతన వేతనాలు అందరికీ సంతృప్తి కలిగించేవీ, పెరిగిన ధరలకు అనుగుణమైనవీ కాకపోవచ్చు. కాని ప్రదేశ్ ప్రభుత్వానికిగల పరిమితులనూ, ప్రభుత్వోద్యోగుల జీతాలు పెరిగినమేరకు ఆ భారాన్ని యితరులపై మోపవలసిన అవసరాన్ని యీ సందర్భంలో గమనించకతప్పదు.

"న్యాయంగా కొన్ని తరగతుల ప్రభుత్వోద్యోగులకు—ముఖ్యంగా ఆట్టడుగు జీతాలు పొందుతున్న జవాన్లు, ఉపాధ్యాయులు మొదలైనవారికి – యింకెక్కువ జీతాలను వేతనాలసంఘం సిఫార్సు చేసి వుండవచ్చు. కాని వారికి న్యాయమని తోచినవి వారు నిర్ణయిస్తే, వున్న అవకాశాలు తక్కువనే మిషతో ప్రభుత్వం అనేక సందర్భాల్లో విచక్షణారహితంగా కోతలుపెట్టే ప్రమాదం ఆ వైఖరివల్ల కలిగేది. అలాగాక వున్న పరిస్థితిని సాధ్యమైనంతవరకు మెరుగుపరిచే సూచనలిచ్చి ఆ సూచనలను ప్రభుత్వంచే ఆమోదింపజేయుడానికి వేతనాలసంఘం కృషి సల్పినట్లు, ఆ కృషి ఫలించినట్లు స్పష్టం. అందుకు ఏకగ్రీవంగా ప్రయత్నించిన వేతనాల సంఘసభ్యులు అభినందనీయులు.

"...రాష్ట్రానికిగల వనరులరీత్యా కేంద్రప్రభుత్వోద్యోగుల జీతాల స్థాయికి సరిపోయినస్కేళ్ళను వేతనాలసంఘం సిఫారసు చేయలేకపోయింది. ఆ యితే యింకా ఎక్కువ ఆర్థికసహాయాన్నియిచ్చి రాష్ట్రఉద్యోగుల జీతాల స్థాయినికూడా కేంద్ర ఉద్యోగులస్థాయికి పెంచేందుకు తోడ్పడాలని కేంద్రానికి వేతనాలసంఘం విజ్ఞప్తిచేసింది. ఈవిషయాలన్నిటిని దృష్టిలోపెట్టుకున్నప్పుడు వేతనాలసంఘ సిఫార్సులు ఆమోదయోగ్యమైనవని చెప్పకతప్పదు..."

ఇన్నిరకాలుగా వేతనాలు సంఘ సిఫారసులను స్పష్టమైన మాటలలో, తీర్మానాలతో, వికేరణలతో ఆమోదించిన కమ్యూనిస్టుపార్టీ, ఒక్క సుందరయ్యపై ఆ నింద

—తరువాత 9 వ పేజీలో



గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ - వారి సతీమణి
శ్రీమతి లలిత సచార్ గారల సమక్షములో
6-2-59 తేది టౌన్‌హాలులో సా. 6-30 గం.
కుచలకుమారి నృత్యం
రాణి సిస్టర్సు గానం
ప్రవేశము: నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు
కొనుగోలుదార్లకు మాత్రమే.
అత్తిపరపు దశరథరామరెడ్డి.
అనధికార సంఘ గౌరవ కోశాధిపతి.

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిష్టర్డు)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును
డాక్టర్ పిళ్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్సు
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-4. ఫోన్ నెం. 71354 రు.
బ్రాంచి:- 7, పారంగపాణికోవిల తూర్పువీధి - కుంభకోణము.
అన్ని మందులషాపులలోను దొరకును

THE CANARA BANKING CORPORATION LIMITED.
కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్
వారితో బ్యాంకి వ్యాపారముచేయుటకు అన్నివేళలూ మంచివేళలే.
సంతోషపూర్వకముగా మీ సేవచేయు బ్యాంకుకు యీనాడేరండి. రూ. 10/-ల ప్రారంభ డిపాజిటుతో ఖాతా తెరచి ప్రారంభించమని మమ్ములనడగండి.
ఆంధ్రప్రదేశ్‌లో మా బ్రాంచీలు:
నెల్లూరు - కడప - సికింద్రాబాదు - హైదరాబాదు - ఆదోని - రాయదుర్గం - చిత్తూరు - ప్రొద్దుటూరు.
స్థాపితము: 1906. హెడ్డాఫీసు: ఉడిపి. సౌత్ ఇండియా.